# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 24, ఏప్రిల్ 2025 16 పేజీలు


## భూ భారతి చట్టంపై సందేహాల నివృత్తికి కృషి



16లో.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



2లో..

## తెలంగాణ ప్రజల్ని మోసం చేస్తున్న కాంగ్రెస్

ఉచిత హామీలను ఇచ్చి నెరవేర్చకుండా మీనమేషాలు

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో సింగరేణి కార్మికుల పాత్ర ఎంతో కీలకం

కలకాలం గుర్తుండి పోయేలా రజతోత్సవ సభ

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

గోదావరిఖని, ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమంలో పెద్దపల్లి జిల్లా రామగుండం కీలకంగా పనిచేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఉద్యమ సమయంలో సింగరేణి సమ్మె చేస్తే ఢిల్లీకి ఉద్యమ సెగ తగిలిందని గుర్తుచేశారు. జిల్లాలో ని గోదావరిఖని లో గురువారం పర్యటించిన ఎమ్మెల్సీ కవిత.. టి బి జీ కే ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 160 నుంచి 170 పార్టీ వచ్చి పోయాయని.. కానీ 25 ఏండ్లుగా నిలబడ్డ ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల గుండె చప్పుడైందని తెలిపారు. ప్రతి ఒక్కరితోనూ బీఆర్ఎస్ పార్టీ పెనవేసుకుందని.. తెలంగాణ ప్రజలతో పార్టీది పేగుబంధమని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు అవహేళన చేసిన వారికి కూడా గులాబీ జెండా రక్షణగా ఉందని అన్నారు. పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే నంబర్‌వన్‌గా నిలిపామని గుర్తుచేశారు.

## బద్దనపల్లి పంచాయతీ సెక్రటరీ ఆచూకీ లభ్యం..!

ఆంధ్రప్రదేశ్ లోని కడప ప్రాంతంలో గుర్తించినట్లు సమాచారం..

కుటుంబ సభ్యులతో కలిసి తిరిగి వస్తున్న కార్యదర్శి మంత్రి ప్రియాంక..

సెక్రటరీ మిస్సింగ్ వ్యవహారం సుఖాంతం..

సదరు బాధ్యులపై ఎలాంటి చర్యలు ఉంటాయో వేచి చూడాలిసిందే..?



తంగళ్ళపల్లి,ప్రభాతవార్త : కాంగ్రెస్ నాయకుల వేధింపులు,మహిళా పంచాయతీ కార్యదర్శి మిస్సింగ్ విషయం అందరికి తెలిసిందే. తాము చెప్పిన వారికే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు దూషించగా "అమ్మా నాన్న నేను ఇల్లు వదిలి వెళ్ళిపోతున్న,ఈ కాంగ్రెస్ నాయకుల వేధింపులు తట్టుకోలేపకోతున్న" అంటూ లేఖ రాసి తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామ మహిళా పంచాయతీ కార్యదర్శి ప్రియాంక అదృశ్యమైంది. డీపీఓకు వాట్సప్ ద్వారా రాజీనామా లేఖను..

2లో..

## ఇంటర్ ఫలితాల్లో తేజస్ విద్యార్థుల జయకేతనం



2లో..

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త: తేజస్ జూనియర్ కాలేజి విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో అద్భుతమైన ఫలితాలు సాదించారనీ కళాశాల ఛైర్మెన్ సీహెచ్ సతీష్ రావు తెలిపారు. బుధవారం కొత్తపల్లి తేజస్ జూనియర్ కాలేజీ,డిఫెన్స్ అకాడమీలో ఆయన ప్రెస్ మీట్ నిర్వహించి వివరాలు వెల్లడించారు..

## ఏసీబీ వలలో ఇద్దరు ఇరిగేషన్ అవినీతి తిమింగలాలు



2లో..

తోటి ఉద్యోగి వద్ద 20 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న డిఎస్పీ

లీవ్ సాంక్షన్ చేసి జీతం చేయడం కొరకు లంచం డిమాండ్

ఏసిబి ని ఆశ్రయించిన బాధితుడు యాజాజ్

సుల్తానాబాద్, ప్రభాతవార్త : ఇద్దరు ఎస్సారెస్పీ అధికారులు లంచం తీసుకుంటుండగా ఏసీబీ డిఎస్పి రమణమూర్తి, బృందం ఇద్దరు అధికారులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే బాధితుని కథనం మేరకు..




# తెలంగాణ ప్రజల్ని మోసం చేస్తున్న కాంగ్రెస్

మొదటి పేజి తరువాయి..

గులాబీ జెండా 25 ఏండ్ల చరిత్రను యావత్ తెలంగాణ గుర్తుచేసుకుంటుందని కల్వకుంట్ల కవిత అన్నారు. ఏడాది పాటు బీఆర్ఎస్ పార్టీ వేడుకలు చేస్తామని తెలిపారు. ప్రతి ఏటా ప్లీనరీలు జరుపుకుంటున్నా.. ఈ రజతోత్సవ సభ ప్రత్యేకమైందని తెలిపారు. గత 25 ఏళ్లుగా ఉద్యమ, బీఆర్ఎస్ పాలనా కాలాన్ని ప్రజలంతా నెమరేసుకునేలా ఈ సభ ఉండబోతుందని చెప్పారు. ఈ రజతోత్సవ సభకు పెద్దపల్లి జిల్లా నుంచి పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అంటే ప్రేమ ఉన్న ప్రతిఒక్కరూ వరంగల్ సభకు రావాలన్నారు. చరిత్రలో నిలిచిపోయేలా, తెలంగాణ కుంభమేళాగా సభ జరగనుందని చెప్పారు.

కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనించాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొట్టి రైతులకు భరోసా లేకుండా చేసిందని మండిపడ్డారు. వ్యవసాయం చేయాలంటే రైతులు భయపడే స్థితికి తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు వడ్లు తడిసి, మామిడికాయలు రాలి రైతులు నష్టపోతుంటే ఈ జిల్లా మంత్రి శ్రీధర్‌బాబు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో అకాల వర్షాలకు రైతులు నష్టపోతే క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపరిహారం అందజేశామని గుర్తుచేశారు. మరి కాంగ్రెస్ పార్టీ రైతులను ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు.

గ్రూప్1లో అవకతవకలు జరిగాయని.. ఆ పరీక్షను రద్దు చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. కేసీఆర్ జీవో 55 తెస్తే.. కాంగ్రెస్ జీవో 29 తీసుకొచ్చి యువకుల పొట్టకొడుతున్నారని మండిపడ్డారు. స్థానికత కోసమే తెలంగాణ పోరాటం జరిగితే.. కాంగ్రెస్ మళ్లీ నాన్ లోకల్ తీసుకొస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఇచ్చిన 80 వేల ఉద్యోగాల నోటిఫికేషన్ల నుంచి 50 వేల ఉద్యోగాలిచ్చి తామేదో కొత్తగా చేసినట్లుగా కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నారని విమర్శించారు. గురుకులాలను నాశనం చేసి విద్యార్థులను పొట్టనపెట్టుకున్నారని మండిపడ్డారు. జిల్లాకో పెట్రోల్ బంక్‌తో వచ్చే లాభమేమీ లేదని వ్యాఖ్యానించారు.

సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు జై తెలంగాణ అనలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఉద్యమ కాలం నుంచి తెలంగాణ వచ్చాక కూడా జై తెలంగాణ అనని ముఖ్యమంత్రి ఉండటం, మంత్రివర్గం ఉండటం మన దురదృష్టమని వ్యాఖ్యానించారు. జై సోనియమ్మ అనుడే తప్ప జై తెలంగాణ వాళ్ల నోటిలోనుంచి రాదని విమర్శించారు. ఆ మాట రానంతసేపు వాళ్లు తెలంగాణ గురించి ఆలోచించరని అన్నారు.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో సింగరేణిని ప్రైవేటుపరం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. లాభాల వాటాలో సగం డబ్బులు ఇచ్చి కార్మికులను మోసం చేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్, బీజేపీలకు చెరో 8 మంది ఎంపీలు ఉన్నప్పటికీ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని విమర్శించారు. వాళ్లను చూస్తుంటే ఇంటిపనికైనా, ఒంటిపనికైనా మనోడు ఒక్కడు ఉండాలని అనిపిస్తుందని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ రెండూ ఒక్కటేనని ఆమె వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు.






## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో మౌలిక వసతులకు కృషి

## త్వరలో పూర్తిస్థాయిలో పనులు పూర్తి

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పూర్తిస్థాయిలో డబ్బులు బెడ్ రూమ్ ఇళ్లలో మౌలిక వసతులు పూర్తిస్థాయిలో చేస్తున్నట్లు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ నుకపల్లి డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక వసతుల నిర్మాణ పనులను అధికారులు,నాయకులతో కలిసి పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ . ఎమ్మెల్యే మాట్లాడుతూ...నేడు 4520 ఇండ్లను పూర్తి చేయటం జరిగింది.దాదాపు 2800 ఇండ్లకు సీసీ రోడ్డు పూర్తి చేయడం జరిగింది 16 లక్షల లీటర్ల వాటర్ ట్యాంకును సరస్వతి గుట్టపై నిర్మించడం జరిగింది ఈరోజు డబల్ బెడ్ రూమ్ కాలనీలో పలువురు నూతన గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని శుభా కాంక్షలు తెలుపడం జరిగింది.గతంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లకు సైతం మౌలిక వసతుల కల్పన జరగలేదు..రాష్ట్రంలో అతిపెద్ద డబుల్ బెడ్ రూమ్ ప్రాజెక్ట్ జగిత్యాల ప్రతి నియోజకవర్గానికి 1500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కాగా ఎక్కడ పూర్తి చేయలేదు..నూక పల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీని జగిత్యాల మున్సిపల్ లో కలపడం జరిగిందని గెజిట్ కూడా రావడం జరిగిందని జగిత్యాల మున్సిపల్ నుండి నిధులు కేటాయించడం సిబ్బంది నియమించడం జరుగుతుందని అన్నారు.నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీలో 32 కోట్ల తో మౌలిక వసతులు కరెంటు నీళ్ల వసతి ,డ్రైనేజీ పనులను పరిశీలించడం జరిగింది గతంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సైతం సరైన వసతులు లేవని వారికి కూడా మౌలిక వసతులు మరియు చెట్ల పొదలు తొలగించే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.పేదింటి సొంతింటి కల డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం అని,మౌలిక సదుపాయాలు దాదాపు పూర్తి అయ్యాయని లబ్ధిదారులు వెంటనే వారికి కేటాయించిన ఇండ్ల లో ఉండాలని,కొందరు ఆకతాయిలు ధ్వంసం చేసే అవకాశం ఉందని కోరారు.దాదాపు 25 వేల మంది భీద మధ్యతరగతి ప్రజలకు వసతి కల్పన లక్ష ్యం గా ఇండ్ల నిర్మాణం.అర్హులైన లబ్ధిదారులకు మిగిలిన 700 ఇండ్లను పారదర్శకంగా అందజేస్తాం..బీద మధ్యతరగతి ప్రజలకు రాష్ట్రం లో ముఖ్యమంత్రి గారు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందిస్తున్నారు.డబల్ బెడ్ రూం లబ్ధిదారులకు కూడా వర్తిస్తుంది అన్నారు.డబల్ బెడ్ రూమ్ కాలనీకి అవసరమైన స్మశాన వాటిక గుడి బడి ఇతర వసతులు త్వరలో కల్పిస్తాం అన్నారు.డబల్ బెడ్ రూం కాలనీలో నూతన గృహ ప్రవేశం చేసిన 23 వార్డు కి చెందిన పల్లికొండ భాగ్య,21వ వార్డు కి చెందిన సిరిమల్ల లావణ్య నాగభూషణం గార్లను కలసి శుభా కాంక్షలు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ నాయకులు అడువాల లక్ష్మణ్, బోడ్ల జగదీష్,వీరబత్తిని శ్రీనివాస్,జుంబర్తి రాజకుమార్, ప్రభాత్ సింగ్ ఠాగూర్,ఆరుముల్ల పవన్,రంగు మహేష్,ప్రవీణ్,యం ఏ ఆరిఫ్,చిట్లమనోహర్,ముఖీద్,గూడూరి రాజు,రమేష్ రామగిరి,వరుణ్,భూషణం,జగదీష్,ఖలీల్,డి ఇ నాగేశ్వర్ రావు,ఏ ఈ లు శరన్,అనిల్,శానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి,రాము,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు



## ఓరుగల్లు రజతోత్సవ సభకు దిశా నిర్దేశం చేసిన జడ్పీ ఛైర్ పర్సన్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ గ్రామాలు అంతర్గం చల్గల్ క్లస్టర్ గ్రామాల ముఖ్య నాయకులు బస్సు ఇంచార్జీ లతో బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభకు మాజీ మంత్రి రాజేశం గౌడ్ తో కలిసి పాల్గొని దిశా నిర్దేశం చేసిన జిల్లా తొలి జడ్పీ ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూఅంతర్గవ్ం గ్రామంలో తాగునీరు సాగునీరు అంది పంట పొలాలు పచ్చగా ఉన్నాయి అంటే అది కేసీఆర్ కవితక్క కృషి అని అన్నారు ఇల్లు లేని నిరుపేదలకు 100 డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చిన ఘనత కవితక్కకి దక్కుతుందన్నారు ఏప్రిల్ 27 న గ్రామ గ్రామ నా గులాబీ జెండా ఎగర వేసుకొని గులాబి దండుల బయలుదేరి సభను విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆనంద్ రావు తుమ్మ గంగాధర్ పాక్స్ ఛైర్మన్ మహిపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ లక్మన్ రావు మాజీ ఉప సర్పంచ్ తిరుపతి నాయకులు శ్రీనివాస్ గౌడ్ సాయి షఫీ మల్లేష్ శ్రీనివాస్ మురళి బోగ రాజం మల్లయ్య గిరి యాల్ల మహేష్ ముష్కెం పోచమల్లయ్య పెండెం శ్రీనివాస్ సింగం రంజిత్,తరాల వెంకటేష్ ఇట్యాల గంగారాం కోరుట్ల గంగ శేఖర్ గంగ సాగర్ బొల్లారపు ముత్యం గంగాధర్ రాజేశం రమేష్ చింతలపెల్లి దేవన్న కిషన్ కొల గంగారాం బడుగు రాకేష్ గోపాల్ కుంట వెంకన్న గడ్డం గంగ రెడ్డి చిన్నకోల చామల్ తదితరులు పాల్గొన్నారు



## ఏసీబీ వలలో ఇద్దరు ఇరిగేషన్

# అవినీతి తిమింగలాలు

మొదటి పేజి తరువాయి..

ఎస్సారెస్పీ క్యాంపు కార్యాలయము, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్ డివిజన్ 6 కార్యాలయంలో జూనియర్ రికార్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న యాజాజ్ ఉల్లా ఖాన్ 5 ఆగస్టు 2024 నుండి 31 అక్టోబర్ 2024 వరకు 88 రోజుల హెచ్ పి ఎల్ సెలవులు పెట్టాడు. అప్పటినుండి నేటి వరకు మెడికల్ రియంబర్స్మెంట్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తూ 20 వేలు ఇస్తేనే లీవ్ సాంక్షన్ చేసి జీతం చేస్తానని సీనియర్ అసిస్టెంట్ సురేష్ సూపరిండెంట్ శ్రీధర్ బాబు పెండింగ్ లోనే ఉంచారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంత బ్రతిమిలాడిన చేయకపోవడంతో అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించానని బాధితుడు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం బాధితుడు యాజాజ్ లంచం ఇస్తుండగా ఇద్దరు ఇరిగేషన్ అవినీతి అధికారులను డిఎస్పి వి.వి రమణమూర్తి , అధికారుల టీం 20 వేలు లంచం ఇస్తుండగా పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. కార్యాలయంలో పంచనామ నిర్వహించి పట్టుబడినాధునిక అధికారులను ఏసీబీ కోర్టుకు తరలిస్తున్నట్లు డి.ఎస్.పి రమణమూర్తి పేర్కొన్నారు.

## బద్దనపల్లి పంచాయతీ సెక్రటరీ

## ఆచూకీ లభ్యం.!

మొదటి పేజి తరువాయి..

పంపి,ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి అజ్ఞాతంలోకి ప్రియాంక వెళ్లిపోయింది.వేములవాడ అర్బన్ మండలం చింతలఠాణాకు చెందిన ప్రియాంక బద్దెనపల్లిలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తుంది. కాగా గ్రామానికి చెందిన నలుగురు కాంగ్రెస్ నాయకులు తనను వేధిస్తున్నారని, ఇంకుడు గుంతల విషయంలో జీపీ కార్యాలయంలో అందరిముందే తనను తీవ్రంగా దూషించారని ప్రియాంక ఆ లేఖలో పేర్కొంది. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తాము చెప్పినవారినే ఎంపిక చేయాలని కాంగ్రెస్ నాయకులు బెదిరించారని జీపీ కార్యాలయ సిబ్బంది సైతం వెల్లడించారు.అయితే సోమవారం ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జాబితా అందజేయాల్సి ఉండగా, ప్రియాంక తన రాజీనామా లేఖను డీపీఓకు వాట్సప్ ద్వారా పంపి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి అజ్ఞాతంలోకి వెళ్ళింది.కుటుంబసభ్యులు సిరిసిల్ల డీఎస్పీకి ఫిర్యాదు చేయగా, రంగంలోకి దిగిన పోలీసులు ప్రియాంక డైరీ,ఆమె రాసిన లేఖను స్వాధీనం చేసుకున్నారు.ప్రియాంక ఫోన్ ట్రేస్ చేయడంతో ఆమె కడపలో ఉన్నట్టు గుర్తించారు. దీంతో కుటుంబసభ్యులు ఆమెకోసం కడప బయలుదేరి వెళ్లారు.ఆంధ్రప్రదేశ్ లోని కడప ప్రాంతంలో బద్దనపల్లి పంచాయతీ సెక్రటరీ ఆచూకీ ఆంధ్రప్రదేశ్ లోని కడప ప్రాంతంలో లభ్యమైనట్లు సమాచారం.తండ్రి రాజేశం,కుటుంబ సభ్యులతో కలిసి కార్యదర్శి మంత్రి ప్రియాంక తిరిగి వస్తున్నారు. సెక్రటరీ మిస్సింగ్ వ్యవహారం సుఖాంతం అయినప్పటికీ.ఆమే మానసిక క్షోభకు కారకులైన వారెవరో? సదరు బాధ్యులపై ఎలాంటి చర్యలు ఉంటాయో వేచి చూడాలిసిందే.

## ఇంటర్ ఫలితాల్లో

# తేజస్ విద్యార్థుల జయకేతనం

మొదటి పేజి తరువాయి..

అందులో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో శ్రీవర్ధన్ 466,రితీష్ యాదవ్ 466, వర్షిత్ 465, నందీశ్వర్ 464,విఠల్ 462 అదేవిధంగా సీఈసీ లో రాంచరణ్ 490, రాజేందర్ 483 మార్కులు సాధించినట్లు తెలిపారు.ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ లో మారుతి 993, బైపిసి లో పర్షరాములు 969,సీఈసీ లో మనోజ్ కుమార్ 929 మార్కులు సాధించినట్లు వెల్లడించారు.మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎప్పటిలాగే విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించినట్లు వెల్లడించారు.తేజస్ జూనియర్ కాలేజి నుండి ప్రతి సంవత్సరం రాష్ట్రస్థాయి మార్కులు సాదించడం జరుగుతుందన్నారు. తేజస్ అకాడమీ లో కాంపిటేటివ్ సిలబస్ నేర్పిస్తూ 2000 మందికి పైగా విద్యార్థులను డిఫెన్స్,కేంద్ర, రాష్ట్ర,ప్రభుత్వ ఉద్యోగాలు సాదించడం జరిగిందన్నారు. 202526 ఈ విధ్యా సంవత్సరం నుండి బాలికల కొరకై ఇంటర్ తోపాటు డిఫెన్స్ ఉద్యోగాలు కోచింగ్, ఐఐటీ నీట్ కోచింగ్ ప్రారంబించడం జరుగుతుందన్నారు. అకాడమీ లో కబడ్డి,ఖోఖో,బాస్కెట్ బాల్, క్రికెట్, వాలిబాల్ అన్ని రకాల క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరిగిందనీ తెలిపారు. ఒత్తిడి లేని చదువులతో ఉత్తమమైన మార్కులు,అత్యదిక ఉద్యోగాలు సాదించమన్నారు. తెలంగాణలోనే అత్యదిక ఫలితాలు సాదించడం జరిగిందన్నారు...



# కటింగులు లేకుండా ధాన్యం కొనుగోల్లు

**-సన్నాలకు రూ. 500 బోనస్**
**- రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**
**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి-ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల, పెద్దబొంకూరు, కొత్తపల్లి, మూలసాల, బోజన్నపేట, హనుమంతునిపేట, మారేడుగొండ గుర్రాంపల్లి గ్రామాల్లో సింగిల్ విండో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం రోజున స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. ఎలాంటి కటింగులు లేకుండా గతంలో మాదిరిగానే ధాన్యం కొనుగోలు చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. కటింగ్ లో లేకుండా వడ్లు కొనుగోలు చేయడంలో పెద్దపల్లి నియోజకవర్గం రాష్ట్రంలోనే గుర్తింపు పొందిందని అన్నారు. ప్రస్తుత పంట కాలానికి సాగునీటి సమస్య లేకుండా చూస్తామని చెప్పారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ ఈసారి కూడా సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్ అందించడం జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు గౌరవం పెరిగిందని తెలిపారు. సీడ్ వడ్లకు, పంటలకు కూడా డిమాండ్ పెరిగిందన్నారు. రైతులు కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని ఆయన కోరారు. కాబట్టి రైతులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప,



సింగిల్ విండో చైర్మన్ మాదటి నరసింహ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బండారి రామ్మూర్తి, కడార్ల శ్రీనివాస్, ఆరే సంతోష్, కట్కూరి సుధాకర్ రెడ్డి , కలబోయిన మహేందర్, నూగిల్ల మల్లన్న, ఆర్కుటీ సంతోష్, కారెంగుల రమేష్, పెగడ రమేష్, పిన్నేటి సుధాకర్ రెడ్డి, మిడిదొడ్డి వెంకటేష్, గన్నమనేని తిరుపతి రావు, రాజ్ కుమార్, సతీష్, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సెక్యులర్లు,క్యాండిల్ ర్యాలీ బ్యాచులు ఇప్పుడు నోరు మెదపరేం?

**బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్**
**జూలపల్లిలో పాకిస్థాన్ ఉగ్రవాద దిష్టిబొమ్మ దహనం**



జూలపల్లి,ప్రభాతవార్త:

హిందువులను టార్గెట్ చేసి మరీ కిరాతకంగా చంపడం హేయమైన చర్య అని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ అగ్రహం వ్యక్తం చేశారు. కాశ్మీర్ లోని ఫహల్గామ్ లో అమాయక హిందువులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదుల మారణకాండపై నోరు మెదపకుండా, స్పందించకుండా దేశంలో మేధావులమని చెప్పుకునే సెక్యులర్,లౌకిక వాదాన్ని వినిపించే వారంతా ఈ మారణ హోమంపై ఏమంటారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ సూటిగా ప్రశ్నించారు. జమ్మూ కాశ్మీర్లోని పహల్గంలో నిన్న జరిగిన ఉగ్రవాద దాడిని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ఉగ్రవాద దిష్టిబొమ్మను జూలపల్లి బస్టాండ్ లో దహనం చేశారు. ఈ సందర్భంగా అమరగాని ప్రదీప్ కుమార్ మాట్లా డుతూ ఉగ్రవాదం దేశానికి పెను ముప్పని ఇది ఏ రూపంలో ఉన్నా కూడా మానవతా వాదులు అన్ని వర్గాల ప్రజలు ఖండించాల్సిందేనని కానీ అందుకు విరుద్ధంగా ఇక్కడి కొన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఈ సంఘటనను ఖండించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాద చర్యలకు అనుకూలంగా ఉండే రాజకీయ భరతం పట్టాలని ప్రజలకు పిలుపినిచ్చారు. ఈ దేశంలో మెజారిటీ ప్రజలపై మతం పేరుతో దాడులు చేయడం నిన్నటి సంఘటనలో ప్రత్యక్షంగా కనిపించిందని, దీంతో ఉగ్రవాదానికి తీవ్రవాదానికి మతం ఉందని స్పష్టమైందన్నారు. మతచాందసవాదంతో పాకిస్తాన్ ఇస్లామిక్ ప్రేరేపిత సంస్థలు దేశప్రజలపై దాడులు చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని దీనికి ప్రతిచర్య తప్పకుండా ఉంటుందని హెచ్చరించారు. దేశంలో శాంతికి విఘాతం కలిగించే ఇలాంటి అసాంఘిక శక్తులపై మోడీ ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతోందని చెప్పారు. జూలపల్లి లో కూడా శాంతి సామరస్యం వెల్లివిరిసేలా అన్ని వర్గాల ప్రజలు ఈ సంఘటనను ముక్తకంఠంతో ఖండించాలని, చనిపోయిన వారి కుటుంబాలకు నివాళులు అర్పించి సానుభూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కంకణాల జ్యోతిబస్, బిజెపి సీనియర్ నాయకులు ఠాకూర్ ప్రదీప్ సింగ్, కొమ్మ ఐలయ్య, మాజీ ఎంపీటీసీ ఒగ్గు మల్లేశం, పెద్దల్ల ఐలయ్య, సంకెండ్ల నర్సయ్య, తీగల అశోక్ గౌడ్, వేల్పుల ఓదెలు, బొంగాని ఆంజనేయులు, కచ్చు కొము రయ్య, మోహన్ రెడ్డి, పెసరు రాజు పాల్గొన్నారు.

# హిందువులను టార్గెట్ చేసిన ఇస్లామిక్ ఉగ్రవాదులను మట్టుబెట్టాలి

కాశ్మీరు ఘటనకు నిరసనగా బిజెపి రాస్తారోకో

పెద్దపల్లి, ప్రభాతవార్త:



హిందువులను టార్గెట్ చేసి మరీ కిరాతకంగా హతమార్చడం హేయమైన చర్యాని భారతీయ జనతా పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జమ్ముకాశ్మీర్ అనంతనాగ్ జిల్లలోని పహల్గాములో ఇస్లామిక్ ఉగ్రవాదుల చర్యకు నిరసంగా కమాన్ చౌరస్తా వద్ద బుధవారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, దేశంలో పాకిస్తాన్ ప్రేమికులు అధికమయ్యారని అలాంటి వారిని దేశద్రోహులుగా ప్రకటించి తరమివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇస్లామిక్ ఉగ్రవాదులకు అనుకూలంగా ఉంటున్న రాజకీయ పార్టీల భరతం పట్టాలన్నారు. అమాయ పర్యాటక హిందువులను చంపడం పిరికిపంద చర్యగా అభివర్ణించిన వారు, ధమ్ము, ధైర్యం ఉంటే భారత సైనికులతో నేరుగా తలబడాలని హెచ్చరించారు. ఉగ్రవాదానికి మతం లేదన్న వారు ఈ చర్యకు ఏం సమదానం చేబుతారని నిలదేశారు. అనంతరం ఇస్లామిక్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణరావు ధర్నా చేస్తున్న నాయకుల వద్దకు వెళ్లి రోడ్డుకు ఇరువైపులా వాహనాలను క్లియర్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఛిలారఫు పర్వతాలు నాయకులు పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్, తంగేడ రాజేశ్వర్ రావు, పొల్సాని సంపత్ రావు, మేకల శ్రీనివాస్, వొల్లే తిరుపతి, కావేటి రాజగోపాల్, ఈర్ల శంకర్, రాజన్న పటేల్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు కిరణ్, గుడ్ల సతీష్, పడాల శ్రీధర్, పూదరి హరీష్, పూరేళ్ల రాజేశం, చొప్పరి కృష్ణ, మధుకర్, కుక్క అంజి, శివసాయి, బద్రి దేవేందర్ , చెలుకల లింగయ్య, మేకల రాజు, సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

ఎస్సై రమేష్
భాష పట్ల ప్రావీణ్యం పెంచుకోవాలి
ఎంఈఓ రమేష్

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలం లోని కనగర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం తల్లి దండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశానికి ముఖ్య అతిథిగా పోత్కపల్లి ఎస్సై ధీకొండ రమేష్ పాల్గొన్న రు ఈ సందర్భంగా విద్యార్థులకు 202425 ప్రోగ్రెస్ కార్డులు అందజేసిన మండల విద్యాధికారి వై రమేష్ అనంతరం ఎస్సై రమేష్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు జాగర్త గా ఉండాలని ఈత కోసం వెళ్లి ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉంది అని, మొబైల్ ఫోన్లను వాడే క్రమం లో ఆన్లైన్లో జరిగే మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలని. విద్యార్థినులు ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్స్టా గ్రామ్ లలో జరిగే మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, డ్రగ్స్ ఆన్లైన్ గేమ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఎంఈఓ రమేష్ మాట్లా డుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు చదవడం రాయడం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పై తరగతులకు చెందిన తెలుగు, హిందీ పుస్తకాలు విద్యార్థులకు అందించి వాటిని తిరిగి పాఠశాల ప్రారంభం నాటికి వాటిని చదవడం రాయడం చేస్తూ భాష పట్ల ప్రావీణ్యం పెంచుకోవాలని, ప్రమాదాల వైపు పోకుండా తల్లి దండ్రుల సంరక్షణలో ఉండాలని కోరారు 202425 విద్యా సంవత్సరం ఎఫ్ ఎల్ ఎన్ లో ఓదెల మండలం ఎంఈఓ సమర్ధవంతంగా కార్య క్రమాలు నిర్వహిస్తూ జిల్లా స్థాయిలో ఓదెల 3వ స్థానం లో నిలిపినందుకు డిఇఓ చేతుల మీదుగా ప్రశంస అందుకున్న ఎంఈఓ ను గ్రామస్తులు విద్యార్థుల తల్లి దండ్రులు శాలువాతో సన్మానం చేశారు. ఈ సమావేశం లో కనగర్తి మాజీ సర్పంచ్ తాళ్లపల్లో లక్ష్మణ్ , కొత్తిరెడ్డి మహేందర్ రెడ్డి, తాళ్లపెల్లి శ్రీనివాస్ ,జాగిరి కిషోర్ పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిండ్రులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# దొంగతనం కేసులలో నిందితునికి జైలు శిక్ష

నాలుగువందల రూపాయల జరిమానా

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలపల్లి జాబితాపూర్ గ్రామాల్లో గల కొత్త రాజరాజేశ్వర స్వామి లలిత పరమేశ్వరి ఆలయంలలో 2024 సంవత్సరం అక్టోబర్ నెలలో గుర్తుతెలియని వ్యక్తి ఆలయానికి సంబంధించిన నగలు ఇతర వస్తువులు దొంగిలించడంతో ఆలయ పూజారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన జగిత్యాల రూరల్ ఎస్.ఐ సధాకర్ తన సిబ్బందితో కలిసి దొంగతనాలు చేసిన నిందితుడు వడ్లూరి నాగరాజు వయస్సు 32 సంవత్సరాలు తాటిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిని అరెస్ట్ చేసి కోర్టు లో హాజరు పరచడం జరిగింది కోర్టు కానిస్టేబుల్ రామకృష్ణ సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.రజిని తమ వాదన వినిపించగా నేరం రుజువు కావడంతో నిందితుడికి 4 నెలల 11 రోజులు జైలు శిక్ష 400 రూపాయల జరిమానా విధిస్తూ జడ్జి శ్రీమతి శ్రీనిజ కొహిర్కర్ తీర్పునిచ్చారు

# ఇద్దరు దొంగల అరెస్ట్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాల్లో పలు దొంగతనాలకు పాల్పడిన అంతరాష్ట్ర దొంగల ముఠా సభ్యు లను కొత్తపల్లి పోలీసులు అదు పులోకి తీసుకు న్నారు. గత సంవత్సరం జూలై నెలలో కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంటూరుపల్లి గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంటిలో చొరబడి..2,25,000 విలువైన బంగారు ఆభరణాలు దొంగిలించబడ్డాయి. కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కాపూర్ రోడ్డు, పివిఆర్ గార్డెన్స్ సమీపంలో కే రాజేంద్రప్రసాద్ ఇంటి తాళాలు పగలగొట్టి మద్యం సీసాలతో పాటు హీరో హోండా మోటార్ సైకిల్ను అపహరించారు. ఈ ఘటనలపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీపీ గౌస్ ఆలం ఆదేశాల మేరకు, రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఐపీఎస్ పర్యవేక్షణలో, కొత్తపల్లి ఎస్ హెచ్ ఓ (ట్రైనింగ్ ఐపీఎస్) వసుంధర మార్గదర్శకత్వంలో విచారణ ముమ్మరంగా సాగింది. ఈ సందర్భంగా రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ మాట్లాడుతూ, దర్యాప్తులో నిందితులు మధ్యప్రదేశ్ రాష్ట్రం, ధార్ జిల్లాకు చెందిన ప్రదీప్ (29), విక్రమ్, హత్రు సింగ్ (41), మరియు జితేన్ గా గుర్తించబడ్డారని తెలిపారు. వీరిపై కొత్తపల్లి , కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్లలో రెండు కేసులు నమోదు చేయబడ్డాయి. ప్రధాన నిందితుడైన ప్రదీప్ను గత మార్చి నెలలో అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు వెల్లడించారు. ఈ కేసులో మరో నిందితుడైన హత్రుసింగ్ (41)మధ్యప్రదేశ్లోని ధార్ జిల్లా నరవాలిలో ఉన్నాడని సమాచారం రావడంతో, కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి , సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం అక్కడికి వెళ్లి మంగళవారం అతడిని అరెస్టు చేసి కరీంనగర్కు తీసుకువచ్చారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించడంతో జైలుకు తరలించారు. ఇంకా ఈ కేసులో మరో ఇద్దరు నిందితులు విక్రమ్, జితేన్ ఇంకా పరారీలో ఉన్నారని, వారిని పట్టుకోవడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని రూరల్ ఏసిపి శుభం ప్రకాష్ తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో కృషిచేసిన కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి సిబ్బంది శ్రీనాథ్, అబ్దుల్ ఖదీర్, షరీఫ్, సాంబ రెడ్డి , దేవేందర్ లను రూరల్ ఏసిపి ప్రత్యేకంగా అభినందించారు.

# లారీ ఢీకొని వ్యక్తి మృతి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కొత్తపల్లి మండలం వెలిచాల క్రాస్ రోడ్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కథనం మేరకు నాగులమల్యాల కు చెందిన మొగిలిపాలెం వెంకటేశం (42) పని నిమిత్తం సర్వారెడ్డిపల్లి కి వెళ్లి తిరిగి వస్తుండగా వెలిచాల వద్ద లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో వెంకటేష్ తలకు తీవ్రగాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ సాంబమూర్తి తెలిపారు.

# ఈ యేడు ఆమోదం పొందిన మున్సిపల్ బడ్జెట్

**202526 సంవత్సర చిత్తు బడ్జెట్ రూ. 3985.32 లక్షలు**

**కోరుట్ల, ప్రభాతవార్త** తెలంగాణ పురపాలక సంఘము మునిసిపల్ చట్టం 2019 సెక్షన్ 107 ననుసరించి జారి చేయబడిన రూల్స్ ప్రకారం జిల్లా కలెక్టర్, మునిసిపల్ ప్రత్యేకాధికారి బిఎస్. లత సంప్రదింపులతో 202526 ఆర్థిక సంవత్సరమునకు వార్షిక చిత్తు బడ్జెట్ అంచనా ఆదాయ, వ్యయము, 202425 ఆర్థిక సంవత్సరంనకు సవరణ బడ్జెట్ ను ఆమోదించిన్నట్లు మునిసిపల్ కమిషనర్ బాలే మారుతి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 202526 ఆర్థిక సంవత్సర బడ్జెట్ మొత్తం రూ. 3985.32 లక్షలు కాగా ఇందులో కాపిటల్ గ్రాంట్స్ రూ. 2576.46 లక్షలు, జనరల్ ఫండ్ ఆదాయము రూ. 1408.86 లక్షలు, ఛార్జ్ డు వ్యయం రూ. 1119.29 లక్షలున్నాయి. మున్సిపల్ లో పనిచేసే ఉద్యోగుల జీతాలు రూ. 540.00 లక్షలు, పారిశుద్ధ ఖర్చులు రూ.153.90 లక్షలు, కరెంటు చార్జీలు రూ. 207.60 లక్షలు, ఋణాలు చెల్లింపు రూ. 80.00 లక్షలు, హరితహారం రూ. 137.79 లక్షలు, నిర్వహణ వ్యయం రూ.



158.07 లక్షలండగా మిగులు బడ్జెట్ రూ. 100.50 లక్షలల్లో మిగులు బడ్జెట్ ఉంది. ఈ మిగులు బడ్జెట్లో 1/3వ వంతు మౌలిక వసతుల కల్పన విలీన ప్రాంతాల అభివృద్ధి, అభివృద్ధి చెందని ప్రాంతాలు, బలహీన వర్గాల ప్రాంతాలు, మైనారిటీ ప్రాంతాలలో,మురుకి వాడలలో అభివృద్ధి కొరకు కేటాయింపు రూ 33.50 లక్షలు, ప్రజా సౌకర్యాలు వివిధ వార్డ్ లలో జనరల్ ఫండ్ నుండి కేటాయింపులు రూ. 67.00 లక్షలు అంచనా వేస్తున్నట్లు వివరించారు. పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గ్రాంట్స్ నుండి రూ. 2576.46 లక్షలు కేటాయింపులు జరిగిందని వివరించారు.




# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి

**జిల్లా కలెక్టర్**



**కథలాపూర్, ప్రభాతవార్త** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మండలంలోని పోసాని పేట్, దుంపేట పిఏసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, పోసానిపేట గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యతమైన ధాన్యాన్ని ప్యాడి సెంటర్ కు తీసుకురావాలని, ప్యాడి సెంటర్లలో ప్యాడి క్లీనర్ తప్పకుండా ఉండేలా తప్పతాలు లేకుండా శుభ్రం చేయాలన్నారు. మ్యాచర్ వచ్చిన వెంటనే తూకం వేయాలని, వెంటనే అలర్ట్ అయి రైస్ మిల్లర్లకు పంపిన వెంటనే ట్యాబ్ డాటా ఎంట్రీ రికార్డులు చేసుకోవాలని అని అధికారులకు సూచించారు. సెంటర్లో గన్ని బ్యాగ్స్, తాల్పిన్ కవర్స్ అందుబాటులో ఉండేలా చూడాలని, ఎండలు ఎక్కువ ఉన్నందున పొద్దున సాయంత్రం పని చేయించాలని సెంటర్లలో ఓ ఆర్ ఎస్. ప్యాకెట్ లు అందుబాటులో ఉంచాలన్నారు. రైతులకు మంచినీరు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి కథలాపూర్ ఎమ్మార్వో వి వినోద్, ఎంపీడీవో, ఏఎంసీ చైర్మన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో వార్షిక ఫలితాలు వేడుకలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**




పి ఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల కల్లూరు రోడ్, కోరుట్లలో వార్షిక ఫలితాల వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్ మాట్లాడతూ ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులను ఆకర్శించడానికి పాఠశాల బృందం చేస్తున్న కృషిని అభినందిస్తున్నామన్నారు . వేసవిలో ఎండ వేడిమి నుంచి పిల్లల్ని కాపాడుకోవాలని, వడదెబ్బ తగిలినప్పుడు ఓ ఆర్ ఎస్ తయారు చేయు విధానంపై ప్రముఖ డాక్టర్ బోగ శంకర్ విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. తదుపరి సర్టిఫికెట్ డే నిర్వహించి విద్యార్ధినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసారు. అనంతరం తల్లితండ్రుల ఉపాధ్యాయుల సమా వేశం మరియు వేసవి కాలములో తీసుకోవలిసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ అంజమ్మ, పిటిఏ సభ్యులు, పిల్లల తల్లితండ్రులు, ప్రముఖ వైద్యులు శివసాయి హాస్పిటల్ అధినేత డా.బోగ శంకర్, మాజీ కౌన్సిలర్ తిరుమల గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గడి పాఠశాలలో పోషణ పక్వాడా కార్యక్రమం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



పట్టణంలో గల ప్రాథమిక పాఠశాల ఎస్సారెస్పీ క్యాంప్ గడి కల్లూరు రోడ్లోని పాఠశాల యందు విద్యార్థులచే అంగన్వాడి కార్యక్రమంలో భాగంగా పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో దేశీయ బొమ్మలు, చిత్రాలు, ఆట ఆధారిత అభ్యసనం, మనం నిత్య జీవితంలో వాడే కూరగాయలు వాటి పోషక విలువలు పై విద్యార్థులచే వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు,ఉపాధ్యాయులు పూర్ణ చందర్, సురేఖ,సురేందర్,ధన లక్ష్మి,సుమలత, టీచర్స్ హిమగిరి, లక్ష్మి, అరుణ, ప్రేమలత, ప్రసన్న లక్మి,రాజమణి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**మేడిపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని కొండాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ తల్లిదండ్రుల చేత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కలిసి అందజేశారు. అనంతరంప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో నాణ్యమైన విద్యను ఉచిత అందిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎపీసీ చైర్ పర్సన్ మొగిలి లక్ష్మి, ఉపాధ్యాయులు వెంకటేష్, రోజారాణి, నరేంద్ర, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు...

# చల్మెడ లక్ష్మీనరసింహారావు జన్మదిన వేడుకలు

**మేడిపల్లి, ప్రభాతవార్త**



మండల కేంద్రంలో బిఆరెస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు జన్మ దిన వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్బంగా బిఆరెస్ మండల అధ్యక్షుడు సతిరెడ్డి, సీనియర్ నాయకులు అజిత్ రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆయన వారు మాట్లా డుతూ ఆరోగ్యధాత అభివృద్ధి ప్రధాత లక్ష్మి నరసింహారావు శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో నిండు నూరేళ్ళు ఆనందంగా జీవించాలని కోరు కుంటున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మకిలి దాసు గ్రామ శాఖ అధ్యక్షుడు దేశవేని కృష్ణ సింగిల్ విండో చైర్మన్ రమేష్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కెర గంగాధర్, మాజీ ఎంపీటీసీ పల్లి అర్జున్, రఘుపతి రెడ్డి వంశి, మునుగురి నాగరాజు, షేకే హైమద్,ఉమ్మడి మేడిపల్లి మండల నాయకులతో పాటు దమ్మన్నపేట మాజీ సర్పంచి సురేష్, రాజేందర్, లక్ష్మణ్, నారాయణ గౌడ్, అజీమ్, వొద్దినేని వెంకటేష్, మాజీ సర్పంచ్ చారి, లోలాపు రాజారెడ్డి, రాయబోస్, తదితరులు పాల్గొన్నారు.

# మన్నెగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**భీమారం, ప్రభాతవార్త**



బీమారం మండలంలొంజ్ మన్నెగూడెం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే నీ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ తల్లిదండ్రులతో కలిసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందజేశారు. అలాగే పాఠశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన తరగతి వారీగా మొదటి,రెండవ ర్యాంక్ సాధించిన విద్యార్థులను జ్ఞాపికచే సన్మానం చేశారు . అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిడిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత ఉచిత వర్క్ బుక్స్, రెండు జతల స్కూల్ యూనిఫామ్, మధ్యాన్నం రుచికరమైన భోజనం అందిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపీసీ చైర్ పర్సన్ దులూరి కస్తూరి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద మూకకు తగిన గుణపాఠం చెప్పాలి

-పర్యాటకులపై పాకిస్తాన్ ముష్కరుల ఉగ్ర దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలి
-బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం
-మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:**



జమ్ము కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పహల్గాంలోని జైసరన్ లోయలో పర్యాటకులపై పాకిస్తాన్ ముష్కరుల ఉగ్రవాదులు తుపాకులతో విచక్షణా రహితంగా దాడి చేయడాన్ని మాజీ మంత్రి జీవన్ రెడ్డి బుధవారం నాడు పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. దేశ, విదేశీ పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపిన దాడి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఉగ్ర దాడిలో మృతి చెందిన పర్యాటకుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.కాశ్మీర్లో విచాక్షణా రహితం పర్యాటకులపై కాల్పులు జరిగి 28 మంది మృతికి కారణమైన పాకిస్తాన్ ఉగ్ర వాద మూకకు తగిన గుణపాఠం చెప్పాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించే దేశ, విదేశీ పర్యాటకులకు భద్రత కల్పించ డంతోపాటు, కేంద్ర ప్రభుత్వం వారికి భరోసా ఇవ్వాలన్నారు. పాకిస్తాన్ కేంద్రంగా ఉగ్రవాద కార్యకలాపాలు సాగిస్తున్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ పర్యాటకులపై దాడికి పాల్పడినట్లు ప్రకటిం చుకున్న ఉగ్ర మూరాను ఉపేక్షి ంచవద్దన్నారు. పర్యాటకులపై కాల్పులు జరిపి 28 మంది మృతికి కారణమైన ఉగ్రవాదులను కేంద్ర ప్రభుత్వం తక్షణమే సర్జికల్ స్ట్రైక్ చేపట్టి, మట్టుబెట్టాలన్నారు. ఉగ్రవాదులకు ఆశ్రయమిస్తూ, భారతదేశ సార్వభౌమత్వాన్ని, ప్రజల మధ్య సామరస్యాన్ని దెబ్బతీయాలని, దేశంలో అల్లర్లు చెలరేగేందుకు కుట్ర చేస్తున్న పాకిస్తాన్కు తగిన గుణపాఠం చెప్పాలని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. భారతదేశంలో స్వేచ్ఛాయుత జీవనం సాగించేందుకు, ప్రజలకు రక్షణ కల్పించ డంతోపాటు, ఉగ్రవాద రహిత భారతదేశంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. జమ్ముకాశ్మీర్ ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన బాధిత కుటుంబాల సభ్యులను ఆదుకునేందుకు ఒక్కొక్కరికి రూ.1కోటి పరిహారం అందజేయడంతోపాటు, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించి, అండగా నిలువాలని జీవన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## జిల్లా స్థాయి క్విజ్ పోటీలో ప్రతిభ చాటిన బీర్పూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

**బీర్పూర్ ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కేంద్రంలో ని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి క్విజ్ పోటీలో ప్రతిభ జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో ప్రతిభ చాటి ప్రశంస పత్రం అందుకున్న బీర్పూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు అభినందించారు. జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష జగిత్యాలలో డీ సీ ఈ బి భవన్లో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్ నిర్వహించాగా బీర్పూర్ మండలం నుండి పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ బీర్పూర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మెరుగు హర్షత్ 4వ తరగతి తృతీయ స్థానం,కట్ట హర్షవర్ధన్ 3 వ తరగతి విద్యార్థులు జిల్లా స్థాయి క్విజ్ కాంపిటీషన్లో పాల్గొని ప్రతిభ చాటి జిల్లా విద్యాధికారి కే .రాము చేతుల మీద నుండి ప్రశంస పత్రాలు అందుకున్నట్టు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. బుధవారం రోజున జిల్లాస్థాయి క్విజ్ పోటీలో పాల్గొని ప్రశంస పత్రాలను పొందిన ప్రతిభావంతులైన విద్యార్థులను గురించి ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న జపాక సుదర్శన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా మంచి ఫలితాలు పొందుతున్నారు. కాబట్టి ప్రభుత్వ బడిలోనే చేర్పించండి , అని విద్యార్థుల తల్లిదం



డ్రులను కోరారు, ఇందులో భాగంగా విద్యార్థులకు ప్రోత్సహించి, బహుమతులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, ఉపాధ్యాయులు ఎం. రమాదేవి, భోగ నాగరాణి, బి.స్వరూప, బి. లలిత, బి .మోనిక మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ బి ఎస్ లత**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయ లని అదనపు కలెక్టర్ బిఎస్ లతా పేర్కొన్నారుమౌలిక సదుపాయాల కల్పన స్వచ్ఛ హరిత జగిత్యాల లక్ష్యముగా పట్టణాభివృద్ధి ధ్యేయముగా 202526 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ను అదనపు కలెక్టర్ బి ఎస్ లత ఆమోదించారు. పురపాలక సంఘం జగిత్యాల బడ్జెట్ 2025-26 ఆర్థిక సంవత్స రమునకు గాను రూ.లు 58.41 కోట్ల బడ్జెట్ ఆమోదించారు పట్టణమును హరిత జగిత్యాల లక్ష్యముగా గ్రీన్ బడ్జెట్ కు బడ్జెట్ యందు 10శాతం నిధులు రూ.లు 2.81 కోట్లు కేటాయించడం జరిగినది పట్టణ ప్రజారోగ్యరీత్యా పారిశుధ్య నిర్వహణకు రూ.లు 2.37 కోట్లు కేటాయించడం. ప్రజల మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యముగా అభివృద్ధి పనుల నిమిత్తం, విలీన గ్రామాల అభివృద్ధి, వెనుకబడిన తరగతుల, మైనారిటీల మరియు మురికి వాడల ప్రాముఖ్యం కలిగిన వార్డుల అభివృద్ధి పార్కులు ఆటస్థలాలు పబ్లిక్ టాయిలెట్స్ ఓపెన్ జిమ్ లు స్ట్రీట్ వెండర్ జోన్స్ ఆధునిక జంతు వధశాలల నిర్మాణం శాస్త్రీయమైన పద్దతిలోడంపింగ్ యార్డులు ఘణద్రవ వ్యర్ధాల నిర్వహణ మొదలగు వాటికి రూపాయలు 3.56 కోట్ల అంచనా బడ్జెట్ మిగులు లో 1/3 వంతు కేటాయించి వెనుకబడిన తరగతులు మైనారిటీలు మరియు మురికి వాడల ప్రాముఖ్యం కలిగిన నివాసిత ప్రాంతం అభివృద్ధి దశలో నున్న ప్రాంతం కొత్తగా విలీనమైన పనులు సంక్లిష్టమైన మౌలిక సదుపాయాలు అవసరాలపై మిగిలిన బడ్జెట్ లో 1/3 ఆర్డి భాగము నిధులు రూ.1.18 కోట్ల నిధులు కేటాయించడం జరిగినది ఈ సమావేశములో మున్సిపల్ కమిషనర్ హెచ్ఎం స్పందన జూనియర్ అకౌంట్స్ అధికారి గణేష్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ బాలపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ బుర్ర రాజేశ్వరీ భర్త లచ్చయ్య ఆనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం గ్రామానికి చెందిన బొడ్డు మల్లేశం తండ్రి బొడ్డు దుబ్బయ్య అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట నాయకులు బొక్కగంగారెడ్డి కడ మహేష్ మల్లారెడ్డి మల్లేష్ శేఖర్ తదితరులు ఉన్నారు

## ఉగ్రముకుల దాడిని తీవ్రంగా ఖండించిన విశ్వహిందూ పరిషత్

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

జమ్ము కశ్మీర్లో నీ అనంత్ నాగ్ జిల్లా పహల్ గామ్లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో దైరీ బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ కుమార్ మాట్లాడుతూ పర్యాటకులను కులం రాష్ట్రం కాకుండా కేవలం హిందూ మతం ఆధారంగా హిందు పర్యటికులపై పై కక్షపూర్వకంగానే ప్రణాళిక బద్ధంగా దాడి చేసి వారి మరణానికి కారణమైనటువంటి ఉగ్రవాదులను బహిరంగంగా వారిని ఎన్కౌంటర్ చేయాల్సిందిగా భారత ప్రభుత్వాన్ని ఆయన కోరారు . ఉగ్రముఖల దాడిలో మరణించినటువంటి హిందువులకు కొవ్వొత్తుల నివాళి అర్పించి అనంతరం దాడి చేసిన ఉగ్రవాదు దిష్టిబొమ్మలు దగ్నం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్ నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ కుమార్ జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్ జిల్లా కోశాధికారి మామిడాల రాములు నగర కార్యదర్శి పరందాం, బజరంగ్దళ్ టౌన్ కన్వీనర్ పాదం మహేందర్ శ్రీధర్, రాజేందర్, దుర్గం కృష్ణ, భూమేష్, విశ్వనాథ్, విగ్నేష్, వికాస్, బిజెపి సీనియర్ నాయకులు , హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

**హాజరు కానున్న ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఆర్డీవో**
**-తహసిల్దార్ ముంతాజ్ బుద్దిన్**

**బీర్పూర్ ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సును ఈనెల 25వ తేదీ శుక్రవారం రోజు మధ్యాహ్నం 1 :30 నుండి నిర్వహిస్తున్నట్టు మండల ఎమ్మార్వో ముంతాజ్ బుద్ధిన్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై ప్రభుత్వం మండల కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుండగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై శుక్రవారం రోజు మధ్యాహ్నం 1:30 ఒకటిన్నర నుండి బీర్ పూర్ మండలంలోని రైతు వేదికలో అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్టు మండల తహసిల్దార్ ముంతాజ్ బుద్ధిన్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ అవగాహన సదస్సుకు జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ , ఆర్డీవో మధుసూదన్ గౌడ్,హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ సదస్సుకు మండలానికి చెందిన రైతులు, రైతు నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ పక్షాల నాయకులు, ప్రజలు హాజరై అవగాహన సదస్సును విజయవంతం చేయాలని తహసిల్దార్ కోరారు. భూభారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమానికి సంబంధించి పూర్తిస్థాయిలో అన్ని ఏర్పాట్లను డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, గిరిదావర్లు శ్రీనివాస్, రాహుల్ రాహుల్, మరియు కార్యాలయ సిబ్బంది తో కలిసి పర్యవేక్షి స్తున్నట్టు తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వినతి పత్రం

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ కన్నా పూర్ గ్రామం లో డీసీఎంఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని బుధవారం రోజున ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కలిసి కోరిన కన్నాపూర్ కురుమ పల్లి గ్రామ రైతులు నాయకులు స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ అధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## బాధిత కుటుంబానికి పరిహారం అందజేసిన ఎమ్మెల్యే

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ మొరపల్లి గ్రామానికి చెందిన రాజ్ మహమ్మద్ ఇల్లు మంగళవారం రోజు షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా కాలిపోగా వారి ఇంటిని పరిశీలించి అగ్ని ప్రమాదం గల కారణాలను తెలుసుకొని ప్రభుత్వం ద్వారా మంజూరైన 95 వేల రూపాయల ప్రొసీడింగ్ కాపీని సాజీద రాజమహమ్మద్ కుటుంబ సభ్యులకు అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో కట్ట రాజేందర్,సదానందం వేణుగోపాల్ తిరుపతి రావు చంద్ర శేఖర్ అబ్దుల్లా బాసు,కొమరయ్య గంగేష్ తదితరులు పాల్గొన్నారు

# పర్యాటకులపై ఉగ్రదాడి క్షమించరానిది

### అసువులు బాసిన భారత పౌరులకు కొవ్వొత్తులతో నివాళులు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



జమ్మూకాశ్మీర్ లోని పహల్గాం కు సమీపంలో గల బైసరన్ లోయలో భారతీయ పర్యాటకులపై ఉగ్రదాడి వల్ల ఇద్దరు విదేశీయులతో సహా 28 మందిని పొట్టన పెట్టుకోవడం క్షమించరాని చర్య అని పలువురు రాజకీయ నాయకులు ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మెటుపల్లి పట్టణం,మండలంలో ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ,మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని బిఆర్ఎస్,బిజెపి,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగసాగర్ ఆధ్వర్యంలో బుధవారం వేర్వేరుగా పట్టణంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి,రెండు నిమిషాలు మౌనం పాటించి,ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అలాగే బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద




ఉగ్రవాదులు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి మారు సాయి రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు ఒజ్జెల బుచ్చి రెడ్డి, అంగడి పురుషోత్తం,బంగారుకాళ్ళ కిషోర్, కొమిరెడ్డి శ్రీను,ఎనగందుల శ్రీనివాస్, మన్సూఖాన్, సత్యం,ఒజ్జెల శ్రీనివాస్,పుల్ల సాయిగౌడ్,మొరపు తేజ,శ్యామ్,పీసు తిరుపతి రెడ్డి,గడ్డం రాజారెడ్డి, బిజెపి నాయకులు వడ్డేపల్లి శ్రీనివాస్, దోనికెల నవీన్,సత్యనారాయణ గౌడ్,ఏలేటి ముత్తయ్య రెడ్డి,జుంగుల అనిల్ గౌడ్,కలిగోట శ్రీకాంత్, బొడ్ల నరేష్,నాగేష్,రమేష్ యాదవ్,విజయ్, సత్యనారాయణ, గంప శ్రీనివాస్,ఐఎంఎ వైద్యులు అమరేశ్వర్, గడ్డం రమేష్ రెడ్డి, నిర్మల్ రెడ్డి, రామచంద్రరెడ్డి,ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

**మండలంలో..**

జమ్మూ కాశ్మీర్ పహల్గాం గ్రామంలో జరిగినటువంటి ఉగ్రవాద దాడిలో అసువులు బాసిన భారత పౌరులకు మెట్పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామంలో ఘనంగా యువజన సంఘాల తరపున బుధవారం నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా కొమ్ముల రాజు పాల్ రెడ్డి, వంగల సాగర్ మాట్లాడుతూ భారతదేశాన్ని నేరుగా ఎదుర్కొనే దమ్ము ధైర్యం పాకిస్తాన్ దేశానికి లేక అమాయక ప్రజలపై దొంగ చాటుగా పిరికిపంద చర్యగా ఐఎస్ఐ లష్కరితోయిబాలాంటి ఉగ్రవాద సంస్థల్ని ఉసిగొలుపుతూ భారత పౌరులను హతమార్చడాన్ని తీవ్రంగా ఖండించారు భారత ప్రభుత్వం ఇట్టి చర్యలకు పాల్పడిన ఏ ఏ సంస్థని వదిలి పెట్టదని మరొక్కసారి భారతదేశ పై కన్నెత్తి చూడాలంటే వెన్నులో వణుకు పుట్టేలా చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అడ్మిషన్ల కోసం మెట్ పల్లి ప్రభుత్వ కళాశాల సిబ్బంది ప్రచారం

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థులు మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధిగా చేరాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే . వేంకయ్య పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మెట్ పల్లి మార్కెట్ ఏరియా, గోల్ హనుమాన్ ఏరియా తదితర ప్రాంతాల్లో అడ్మిషన్ల కోసం మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది బుధవారం విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మెట్ పల్లి కళాశాలలో చేరిన విద్యార్థులకు ఎలాంటి ఫీజులు ఉండవని,ఉచిత బోధన అందించడం జరుగుతుందన్నారు.కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది వై.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కళాశాల సిబ్బంది ఇబ్రహీంపట్నం మండలంలోని ఇబ్రహీంపట్నం, గోధూరు, వేములకుర్తి, డబ్బా, యామాపూర్,తిమ్మాపూర్ తదితర గ్రామాలలో అడ్మిషన్ల కోసం విస్తృతంగా విద్యార్థులకు అవగాహన కల్పించి,విస్తృతంగా ప్రచారం చేశారు.ఈ అడ్మిసన్ల ప్రచార కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న, కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి ఏ.మనోజ్ కుమార్ లతో పాటు లెక్చరర్లు గట్టయ్య ,అంజయ్య, శ్రీకాంత్,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. వేసవి దృష్ట్యా కళాశాల సిబ్బంది ఉదయమే వివిధ గ్రామాలకు వెళ్ళి, డిగ్రీ అడ్మిషన్ల కోసం ప్రచారం చేయటం విశేషం.

# ఉగ్రవాద ముఠాకు తగిన గుణపాఠం చెప్పాలి

### ఎస్సి,బిసి,ముస్లిం జేఏసి నాయకులు కొవ్వొత్తులతో నివాళులు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

జమ్ము కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పహల్గాంలోని బైసరన్ లోయలో భారత పర్యాటకులపై పాకిస్తాన్ ముష్కరుల ఉగ్రవాదులు తుపాకులతో విచక్షణారహితంగా దాడి చేయడాన్ని నిరసిస్తూ పట్టణంలోని ముస్లిమ్ జేఏసి ఆధ్వర్యంలో బుధవారం పాత బస్టాండ్ శాస్త్రీ చౌరస్తాలో కొవ్వొత్తులతో నివాళులు అర్పించి, నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. దేశ, విదేశీ పర్యాట కులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపిన దాడి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఉగ్ర దాడిలో మృతి చెందిన పర్యాటకుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.కాశ్మీర్లో విచాక్షణా రహితం పర్యాటకులపై కాల్పులు జరిగి 28 మంది మృతికి కారణమైన పాకిస్తాన్ ఉగ్రవాద ముఠాకు తగిన గుణపాఠం చెప్పాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించే దేశ, విదేశీ పర్యాటకులకు భద్రత కల్పించడంతోపాటు, కేంద్ర ప్రభుత్వం వారికి భరోసా ఇవ్వాలన్నారు. పాకిస్తాన్ కేంద్రంగా ఉగ్రవాద కార్యకలాపాలు సాగిస్తున్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ పర్యాటకులపై దాడికి పాల్పడినట్లు ప్రకటించుకున్న ఉగ్ర మూకను ఉపేక్షించవద్దన్నారు. పర్యాటకులపై కాల్పులు జరిపి 28 మంది మృతికి కారణమైన ఉగ్రవాదులను కేంద్ర ప్రభుత్వం తక్షణమే సర్జికల్ స్ట్రైక్ చేపట్టి, మట్టుబెట్టాలన్నారు.ఉగ్రవాదులకు ఆశ్రయమిస్తూ, భారతదేశ సార్వభౌమత్వాన్ని, ప్రజల మధ్య సామరస్యాన్ని దెబ్బతీయాలని, దేశంలో అల్లర్లు



చెలరేగేందుకు కుట్ర చేస్తున్న పాకిస్తాన్కు తగిన గుణపాఠం చెప్పాలని భారతదేశంలో స్వేచ్ఛాయుత జీవనం సాగించేందుకు, ప్రజలకు రక్షణ కల్పించడంతోపాటు, ఉగ్రవాద రహిత భారతదేశంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు.జమ్ముకాశ్మీర్ ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన బాధిత కుటుంబాల సభ్యులను ఆదుకునేందుకు ఒక్కొక్కరికి రూ.1కోటి పరిహారం అందజేయడంతోపాటు, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమ్యూనిటీ మతపెదలు, ఎస్సీ ,బిసి జేఏసి నాయకులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు ప్రారంభించిన చైర్మన్ పుష్పలత

మల్లాపూర్ ప్రభాతవార్త:

మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి, ఒబులాపూర్, వాలుగొండ, గొర్రెపల్లి, వేంపల్లి గ్రామాలలో సెర్ఫ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను తిలీది చైర్ పర్సన్ అంతడపుల పుష్పలత మరియు వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యత ప్రమాణాలు కలిగిన శుద్ధి చేసిన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతుధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏ.పి.యం. రమాదేవి, ఏ.పి.యం. దేవరాజ్, సి.సి.లు. రమేష్, లక్ష్మీరాజం, రాజు వి.ఓ.ఏ. లు,పంచాయతీ కార్యదర్శులు కొనుగోలు కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, రైతులు మరియు మహిళలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని విక్రయించండి

**- సింగిల్ విండో చైర్మన్ రాజన్న**

ఇబ్రహీంపట్నం, ప్రభాత వార్త :



వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలని యమపూర్ సింగిల్ విండో చైర్మన్ అంకతి రాజన్న అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో బుధవారం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజన్న మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని, దళారులకు అమ్మి మోసపోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరింగ్ రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్, పెంట లింబాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయం చైర్మన్‌గా రాజకుమార్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



మండలంలోని ఎర్దండి గంగ మాత దేవాలయం చైర్మన్‌గా అదే గ్రామానికి చెందిన నాచుపల్లి రాజకుమార్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతోపాటు పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు రాజ్ కుమార్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బట్టు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో సీట్లు సాధించిన విద్యార్థులను సన్మానించిన డీఎస్పీ

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని వేంపేట మార్గదర్శి కాన్వెంట్ పాఠశాల విద్యార్థులు ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 10 సీట్లు సాధించిన విద్యార్థులను మెటుపల్లి డీఎస్పీ రాములు బుధవారం అభినందించి,సన్మానించారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో గాజంగి వైశాలి 470 మార్కులకు 468 మార్కులు సాధించిన విద్యార్థిని అభినందించారు.ఈకార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు శ్రీనివాస్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ హాక్ విజేత పొన్నాల లోహిత

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

సైన్స్ హాక్ 0.5 విజేతగా గంభీరావుపేట మండలం దమ్మనపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థిని పొన్నాల లోహిత గెలుపొందింది.ఐఐటీ తిరుపతి నేషనల్ సర్వీస్ స్కీం వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20 నుండి మార్చి 30 వరకు దేశ వ్యాప్తంగా పలు ప్రైవేట్, గవర్నమెంట్ పాఠశాలల విద్యార్థులకు ఆన్లైన్ లో సైన్స్ హాక్ 5.0 పేరిట వైజ్ఞానిక ప్రదర్శన పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థుల వివరాలను వెబ్సైట్ ద్వారా మంగళవారం ప్రకటించారు. ఇట్టి పోటీలలో దమ్మనపేట ప్రభుత్వ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న పొన్నాల లోహిత గెలుపొందింది. గైడ్ టీచర్ తాడూరి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో తయారుచేసిన గాలిని శుద్ధిచేసే "క్లాస్ రూమ్ ఫ్రెండినో" అనే ప్రదర్శన కు విద్యార్థిని కన్సోలేషన్ బహుమతిని గెలుచుకుంది. ఐఐటీ తిరుపతి వారు నవంబర్ నెలలో నిర్వహించే ఒక ప్రత్యేక కార్యక్రమానికి లోహితను మరియు గైడ్ టీచర్ ను తిరుపతికి ఆహ్వానించి, జ్ఞాపిక మరియు ప్రశంస పత్రాన్ని అందజేయనున్నారు. సైన్స్ హాక్ విజేతగా నిలిచిన విద్యార్థిని బుధవారం



ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వర రావు జ్ఞాపికను అందజేసి అభినందించారు. మునుముందు మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం బోయన గారి నారాయణ, మారేపల్లి రాజు, గుడి కాడి కొమరయ్య, శనిగరం నారాయణ, అజ్మీర కవిత, జడల విజయశ్రీ లతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## బీరప్ప గుడి నిర్మాణానికి మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య విరాళం

*తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*



తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అక్క మహంకాళి బీరప్ప కామరాతి గుడి నిర్మాణానికి బిఆర్ఎస్ నాయకులు నాయకులు,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య 10116/ రూపాయలు విరాళం అందజేశారు.ఈ సందర్భంగా విరాళం అందజేసిన అంతయ్యకు కురుమ,గొల్ల సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు

## మేడే అమరవీరుల స్ఫూర్తితో పోరాడుదాం శ్రామిక వర్గ హక్కులను కాపాడుకుందాం

### సిఐటియు అధ్యక్షుడు ఎగమంటే ఎల్లారెడ్డి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

మే డే అమరవీరుల స్ఫూర్తితో పోరాడుతూ శ్రామిక వర్గ హక్కులను కాపాడుకుందాం అని సిఐటియు అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని బి.వై. నగర్ లో అమృత్ లాల్ శుక్లా కార్మిక భవన్ సిఐటియు జిల్లా కార్యాలయంలో ప్రపంచ కార్మిక దినోత్సవం139 వ మేడే కరపత్రాలను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి మాట్లాడుతూ కార్మిక వర్గం , కష్టజీవులు పోరాడి రక్తం చిందించి , ప్రాణాలర్పించి హక్కులు సాధించిన రోజు మేడే అని పేర్కొన్నారు. మే 1న జిల్లా వ్యాప్తంగా జరిగే ప్రపంచ కార్మిక దినోత్సవం 139 వ. మేడే కార్యక్రమాలలో జిల్లాలోని కార్మిక వర్గం , కష్టజీవులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఇట్టి "మేడే" కార్యక్రమాలకు జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు తమ వంతు ఆర్థిక , హార్దిక సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అన్నల్దాస్ గణేష్ జిల్లా నాయకులు మల్యాల నర్సయ్య , బుర్ర శ్రీనివాస్ , మల్లయ్య , శ్రీనివాస్ , రవీందర్ , అంజయ్య , శ్రీను , నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## కాశ్మీర్ సంఘటన దురదృష్టకరం

*ఇల్లంతకుంట, ప్రభాతవా*




కాశ్మీర్ లోని పహల్గాం వద్ద జరిగిన సంఘటన దురదృష్టకరమని బిజెపి మండల అధ్యక్షులు అనిల్ పేర్కొన్నారు. ఉగ్రవాదుల చేతులో మరణించిన మృతులకు బుధవారం రాత్రి సంతాపం తెలిపారు. మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి సంతాపం తెలియజేశారు.హిందూ పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపి పారి పోవడం పిరికి పంద చర్య అన్నారు. అమాయకులను పొట్టనపెట్టుకున్న ఉగ్రవాదులకు మరణం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొలనూరు ముత్తవ్వ , క్రియాశీల సభ్యు లు పినికాశి అనిల్, చదవాల రవి, జనగం మాధురి, పిల్లి గోపాల్,తుమ్మనపల్లి కమలాకర్ రావు, చక్రాల కార్తీక్,లంకోజు చంద్రం పాల్గొన్నారు.

## చింతల పల్లెలో ఘనంగా పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం

**ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు.**

**ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ నేతలు.**

*తంగళ్ళపల్లి ప్రభాతవార్త.*



తంగళ్ళపల్లి మండలం చింతలపల్లె గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది.వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కన్నుల పండుగగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు..పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావ్,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,మాజీ సర్పంచ్ వలకొండ వేణుగోపాలరావు లు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సిద్దన్న,సాయి రావు,ప్రశాంత్ యాదవ్,లచ్చయ్య,గ్రామస్తులు తదితరులున్నారు..

## కొవ్వొత్తుల ర్యాలీ ఘన నివాళి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



జమ్ము కాశ్మీర్ పహల్ గాం లో హిందువులపై టెర్రరిస్టులు జరిపిన దాడి నిరసిస్తూ బుధవారం రాత్రి గంభీరావుపేట మండల కేంద్రంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం నుండి మొదలైన ర్యాలీ అమరవీరుల స్థూపం వరకు కొనసాగి మృతి చెందిన వారికి ఘనంగా నివాళులు అర్పించారు. టెర్రరిస్టుల దాడిని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా భారతదేశంలోని హిందువులంతా ఏకమై టెర్రరిస్టుల ఆగడాలను అరికట్టాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ, యాదవ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి, డాక్టర్ సత్యనారాయణ, మంద లక్ష్మణ్, విజయేందర్ రెడ్డి, కల్వకుంట్ల కిషన్ రావు, సుంకోజ్ రమేష్, గుర్రం నాగరాజు లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో ఈఎంఆర్ఎస్ మరిమడ్ల విద్యార్థుల ప్రభంజనం

*వీర్నపల్లి ప్రభాత వార్త :*

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం లోని ఈ ఎం ఆర్ ఎస్ మరిమడ్ల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను చాటారని ప్రిన్సిపాల్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జే ఈ ఈ అడ్వాన్స్ లో 14 మంది అర్హత సాధించడంతోపాటు ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ సెకండ్ ఇయర్ 100!! ఉత్తీర్ణతలోఅజ్మీర రాజేష్ 935/1000,గుగులోత్ జస్వంత్ 928/1000, ఎల్ రాకేష్ 922/1000,బైపిసి సెకండియర్ లో 100!! ఉత్తీర్ణతలోఎన్ రవీందర్ 901/1000,బి సిద్ధార్థ 880/1000,బి రాకేష్ 873/1000,సీఈసీసెకండియర్ లోబి నితిన్ 863/1000,జె శివరామకృష్ణ 836/1000,ఎం శివాజీ 762 /1000 మార్కులు సాధించి ఈ ఎం ఆర్ ఎస్ లో ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపాల్ యాదవ్ తెలిపారు.





## వీర్నపల్లి మండలంలో భాజపా నాయకుల కొవ్వొత్తుల ర్యాలీ

*వీర్నపల్లి ప్రభాత వార్త :*

జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గంలో ఉగ్రవాదుల చేతిలో చంపబడిన 26 మంది అమాయక పర్యాటకులపై దాడిని భారతీయ జనతా పార్టీ వీర్నపల్లి మండల శాఖ అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ తీవ్రంగా ఖండించారు పర్యాటకులను చంపడం ఉగ్రవాదుల పిరికిపంద చర్యగా అభివర్ణిస్తూ మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని వీర్నపల్లి మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి సంతాపాన్ని తెలియజేశారు దాడిలో గాయపడిన 20 మంది త్వరగా కోలుకోవాలని అన్నారు ఉగ్రదాడికి కారణమైన ఉగ్రవాదులను గుర్తించి,వారిని పెంచి ప్రోత్సహిస్తున్న ఉగ్ర వాద సంస్థలను సమూలంగా దేశంలో లేకుండా తుడిచివేయాలని, ఇలాంటి సంఘటనలు ఇకపై పునరావృతం కాకుండా చూసే బాధ్యత కేంద్ర ప్రభుత్వాని దేనని అన్నారు ఉగ్రదాడుల్లో మృతి చెందిన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు ఉపాధ్యక్షులు మాడుగుల లింబాద్రి బండారి



మహేష్ బానోత్ శ్రీనివాస్ నాయక్ భూత్ అధ్యక్షులు పోతరం నరేష్,మాలోత్ ప్రకాష్ నాయక్, భూక్య రమేష్ నాయక్, బానోత్ పెద్దరాజు,మాచర్ల రవి,మూడవత్ రఘుపతి,అన్నారం లక్ష్మణ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## లైటింగ్ పనులు పూర్తి చేసి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం

### -- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణ ప్రజలు, స్థానిక నేతల సహకారంతో జమ్మికుంట మున్సిపాలిటీ ఆస్తి పన్ను వసూలు చేయడంలో ఇప్పటికీ ముందు వరుసలో నిలిచామని, అందులో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీని సుందరంగా, స్వచ్ఛ జమ్మికుంటగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ అన్నారు. మంగళవారం రాత్రి పట్టణంలోని ఆర్ఓబి బ్రిడ్జి పై ఏర్పాటు చేసిన స్ట్రిప్ లైట్ లను కమిషనర్ మహమ్మద్ ఆయాజ్, మేనేజర్ రాజిరెడ్డి, ఏఈ నరేష్, వికాస్, టిపిఓ శ్రీధర్, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో వరుస రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పట్టణ నడిబొడ్డున గల ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఉన్న పోల్స్ లకు లైట్ ఫిట్టింగ్ తో పాటు పోల్స్ కు స్ట్రిప్ లైట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణ సుందరీకరణకు పట్టణ వాసులతో పాటు స్థానిక నేతలు, మీడియా మిత్రుల సహకారం ఎంతో ఉందన్నారు. పట్టణంలో కోనోకార్పస్ చెట్లను తొలగించామని, పట్టణంలో లైటింగ్ పనులు నేడు మొదలైందని, వారం రోజుల్లో లైటింగ్ పనులు పూర్తి చేస్తామన్నారు. పట్టణంలో పారిశుద్ధ్య పనులు, సుందరీకరణ పనులకు సహకరిస్తున్న పట్టణ ప్రజలు, స్థానిక నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. 5శాతం రిబేట్ లో కూడా జమ్మికుంట మున్సిపాలిటీ 151 మున్సిపాలిటీలలో ముందు వరుసలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) కమలాపూర్ మండల శాఖ ఎన్నిక

**కమలాపూర్, ప్రభాత వార్త:**

బుధవారం డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ కమలాపూర్ మండల శాఖ ఎన్నికకు ఎన్నికలు నిర్వహించారు. ఇట్టి ఎన్నికల సమావేశ ఎన్నికల అధికారిగ బి. అంజనీ దేవి, ఎన్నికల పరిశీలకులుగా సంజీవరెడ్డి, రమేష్ వ్యవహరించారు. ఇట్టి ఎన్నికల్లో డిటిఎఫ్ కమలాపూర్ మండల శాఖ అధ్యక్షుడిగా టి. శ్రీనాథ్, జెడ్పిహెచ్ఎస్ వంగపల్లి, ప్రధాన కార్యదర్శిగా



ఎం. సువర్ణ పిఎస్ ఎస్సీ కాలనీ కమలాపూర్ ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్స్ గా ఏ. సంజీవ రెడ్డి జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ కమలాపూర్, డి. రమేష్ జెడ్పిహెచ్ఎస్ వంగపల్లి, ఏ. సత్యమ్మ జెడ్పిహెచ్ఎస్ శ్రీరాములపల్లి, ఎం. శ్రీవాస్ శ్రీరాములపల్లి, కె. శేషగిరిరావు జెడ్పిహెచ్ఎస్ శనిగరం, ఏ. చంద్రమోహన్ రెడ్డి జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ కమలాపూర్, డి. శ్రీనివాస్ జెడ్పిహెచ్ఎస్ మాదన్నపేట, ఉపాధ్యక్షులుగా సిహెచ్. కుమారస్వామి జెడ్పిహెచ్ఎస్ మాదన్నపేట, కె. జ్యోతి పిఎస్ టాకీస్ ఏరియా కమలాపూర్, ఎం. కొమురయ్య జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ ఉప్పల్, కార్యదర్శు లుగా పి. వాసు జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ కమలాపూర్, యు. సుమలత జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ ఉప్పల్, ఎన్. శ్రీనివాస్ జెడ్పీహెచ్ఎస్ మర్రిపల్లిగూడెం, జి. మధుమిత పిఎస్ టాకీస్ ఏరియా కమలాపూర్, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ఎం. హరీష్, యుపిఎస్ గుండేడులు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో స్టేట్ కౌన్సిలర్ ఏ. సంజీవరెడ్డి మాట్లాడుతూ పెండింగ్ డీఏ లను వెంటనే విడుదల చేయాలని, వేసవి సెలవులలో ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

## దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మూ - కాశ్మీర్ లోని "పహల్గాం" లో జరిగిన ఉగ్రదాడిని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హుజురాబాద్ అధ్యక్షుడు డాక్టర్ అంకం సుధాకర్, కార్యదర్శి డాక్టర్ ఉడుగుల సురేష్ తీవ్రంగా ఖండించారు. అదే విధంగా దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అంకం సుధాకర్ మాట్లాడుతూ అభం, శుభం తెలియని విదేశీయులు, పర్యాటకులు మరణించడం దురదృష్టకరమని, భారత ప్రభుత్వం తక్షణమే దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## శివాలయంలో అన్నదానం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణ భారతీయ జనతా పార్టీ నాయకుడు, హిందూ ధర్మ పరిరక్షకుడు సమాజ సేవలో ముందు ఉంటూ నిరంతరం ప్రజల పక్షం



ఉండే నాయకుడు పొనగంటి రవికుమార్ (పీజేఆర్) పెళ్లిరోజు సందర్భంగా బుధవారం జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో కరీంనగర్ వెళిశాలలో వృద్ధుల అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మీ సేవలో నేను ఎప్పటికీ ఉండాలని ఆశీర్వదించాలని, అదే విధంగా ఎప్పటికీ సమాజ సేవలో ఉండాలని కోరుకున్నటువంటి మహనీయుడు పొనగంటి రవికుమార్ అని పలువురు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రాజేందర్, ఉడుగుల మహేందర్, ఆకుల పోశయ్య, బొజ్జ శరత్ కుమార్, సిరియాల విజయ్, సిరిపురం రమేష్, పొనగంటి రాజు పాల్గొన్నారు.

## ఘనంగా రవీందర్ రావు పెళ్ళిరోజు వేడుకలు

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండల కేంద్రంలో బుధవారం ఘనంగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రవీందర్ రావు దంపతుల పెళ్లిరోజు వేడుకలు కరీంనగర్ లోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బోయినిపల్లి మండల నాయకులు పూల బొకేలు ఇచ్చి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయన నివాసంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, జిల్లా నాయకులు అనుముల భాస్కర్, మాజీ జెడ్పిటిసి కొనకటి లచ్చిరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కొనకటి నాగయ్య, గుంటి శంకర్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, చిందం రమేష్, ముద్దం రవి, నల్లగొండ అనిల్ కుమార్, అహ్మద్ హుస్సేన్, ఎం. దేవయ్య తదితరులు ఉన్నారు.



## జమ్మూ - కాశ్మీర్ దాడిని ఖండిస్తున్నాం...

### -- జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**



జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో జరిగిన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి అన్నారు. ఉగ్రదాడిలో చనిపోయిన వారి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని, ఈ ఘటనకు పాల్పడిన ఉగ్రవాదులపై కేంద్రం ఉక్కు పాదం మోపాలని అన్నారు. దేశ పౌరులకు భద్రతతో కూడిన భరోసా అందించాలన్నారు. దేశ సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రతను పెంచాలని, మృతులకు సంతాపం తెలిపి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## సెల్ ఫోన్ పోగొట్టుకున్న వారికి ఫోన్ అప్పగించి నిజాయితీ చాటుకున్న కళాకారుడు

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండల కేంద్రానికి చెందిన డప్పు వాయిద్య కళాకారులు నిన్న మంగళవారం రోజున గోదావరిఖనిలో జరిగిన ఎల్లమ్మ పట్నాల బోనాల ర్యాలీలో పాల్గొన్నారు.అయితే ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరైన లక్షెట్టిపేటకు చెందిన శారద అనే మహిళ సెల్ ఫోన్ పోగొట్టుకోవడంతో ఆ మొబైల్ జూలపల్లి కళాకారుల మాస్టర్ అయిన మల్యాల కొమరయ్య దొరికింది.వెంటనే తనకు దొరికిన సెల్ ఫోన్ సమాచారాన్ని తమను కార్యక్రమానికి ఆహ్వానించిన మేరుగు హన్మంత్ గౌడ్,అమరగాని ప్రదీప్ కుమార్ లకు తెలిపగా సెల్ఫోన్ పోగొట్టుకున్న శారద సంబంధీకులకు సమాచారం ఇవ్వడంతో పెద్దపల్లికి చెందిన వారి సమీప బంధువు నరేష్ నేడు జూలపల్లికి వచ్చి కొమురయ్య నుండి పోగొట్టుకున్న మొబైల్ ను తీసుకున్నారు.కొమురయ్యకు నరేష్ ధన్యవాదాలు తెలియజేశారు.నిజాయితీగా తనకు దొరికిన మొబైల్ ను తిరిగి అప్పగించడం పట్ల ఆయన నిజాయితీని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ గౌడ్,నాయకుల పెద్దోళ్ల ఐలయ్య,కొమ్మ ఐలయ్య,వేల్పుల ఓదెలు,దొడ్ల రాజిరెడ్డి,మేరుగు కనకయ్య తదితరులు మెచ్చుకుని అభినందించారు.



## మజ్దూర్ ను జనరల్ అసిస్టెంట్ గా మార్చుతూ సర్క్యులర్ జారీ.....

**గోదావరిఖని ,ప్రభాతవార్త :.....**

సింగరేణి లో జనరల్ మజ్దూర్ డిజిగ్నేషన్ పై పని చేస్తున్న కార్మికులను ఇక నుండి వారి డిజిగ్నేషన్ ను జనరల్ అసిస్టెంట్ గా మార్పు చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కి మరియు యాజమాన్యానికి మధ్యన ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ స్థాయి స్ట్రక్చరల్ కమిటీ సమావేశం మార్చి 7 న హైదరాబాదులో జరిగిందని, ఈ స్ట్రక్చరల్ కమిటీ సమావేశంలో సింగరేణిలో ఉన్న జనరల్ మజ్దూర్ లందరిని జనరల్ అసిస్టెంట్ గా మార్చాలని డిసెంబర్ 9 న జరిగిన 11వ వేజ్ బోర్డు 4వ స్టాండర్డైజేషన్ కమిటీ లో తీసుకున్న నిర్ణయాన్ని సింగరేణి లో అమలు చేయాలని కోరిన మేరకు యాజమాన్యం బుధవారం సర్క్యులర్ జారీ చేసిందని ఆయన పేర్కొన్నారు. ఇది కార్మికుల ఘనవిజయం గా భావిస్తూ, భవిష్యత్తులో కార్మికులందరు ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు కదులుదామని, సంస్థ పరిరక్షణ కోసం ఏఐటియుసి ఇచ్చే పోరాటాల్లో భాగస్వాములు కావాలని ఆయన ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

## హైటెక్ ఇంటర్నేషనల్ 13వ వార్షికోత్సవ వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండల కేంద్రంలోని హైటెక్ ఇంటర్నేషనల్ స్కూల్ 13వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐ హరికృష్ణ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల నిర్వాహణ, ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు కోసం కృషి చేయాలని సిఐ సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల కోసం నిర్వహించిన వివిధ పోటీలలో, విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బత్తిని శ్రీధర్, ప్రిన్సిపాల్ రాము, డైరెక్టర్లు మధు, కిషోర్, అనిల్, పాఠశాల సిబ్బంది దివ్య, పద్మ, ఐశ్వర్య, రాధిక, సుప్రజ, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నాము

### ప్రజా పాలనలో పేదలకు అభివృద్ధి పలాలు

### సుల్తాన్పూర్లో పలు అభివృద్ధి పనులు ప్రారంభంఎమ్మెల్యే చింతకుంట

ప్రభాతవార్త ఎలిగేడు

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పైరవీలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా పేద ప్రజలకు అందిస్తున్నామని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు బుధవారం ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 43 లక్షల నిధులతో నిర్మించిన పలు అభివృద్ధి పనులను మాజీ సర్పంచి వెంకటేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో పెద్దపెల్లి నియోజకవర్గం లో వెయ్యి కోట్ల నిధులను మంజూరు చేసి అభివృద్ధి పనులను చేస్తున్నామన్నారు పేదలు కూడా ధనికుల లాగానే సన్న బియ్యంతో భోజనం చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డుల ద్వారా సన్న



బియ్యం అందిస్తున్నారని తెలిపారు గత పాలకుల లాగా అవినీతికి పాల్పడే వాడిని కాదని ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం ఊపిరి ఉన్నంతవరకు నీతివంతమైన పాలన అందిస్తానన్నారు ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇల్లు రాజీవ్ యువ వికాస్ పథకాలు ఇప్పిస్తామని ఎవరైనా మిమ్మల్ని ప్రలోభ పెడితే నా దృష్టికి తీసుకువస్తే వారి బరతం పడతానని హెచ్చరించారు పథకాలన్నీ పారదర్శకంగా అధికారుల సమక్షంలోనే అర్హులైన వారందరికీ అందుతాయి అన్నారు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 24 మంది కి కళ్యాణ లక్ష్మి ృ షాదీ ముబారక్ లబ్ధిదారులకు 24 లక్షల 784 విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చేరి చికిత్స చేసుకుంటున్న నిరుపేద కుటుంబాలకు చెందిన 69 మంది లబ్ధిదారులకు 20 లక్షల 27 వేల 500 సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు సుల్తాన్పూర్ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని అత్యధిక మార్కులు సాధించడంతో శాలువాతో సన్మానించి ఉపాధ్యాయులు ఇచ్చిన 5000 ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు మాజీ సర్పంచి హర్షణ పెల్లి వెంకటేశ్వరరావు సుల్తాన్పూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తన శాయశక్తుల కృషి చేస్తున్నాడని కొనియాడారు ఎప్పుడు నా దగ్గరికి వచ్చిన సుల్తాన్పూర్ గ్రామానికి నిధులు అడిగి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాడని సుల్తాన్పూర్ గ్రామంలో 60 శాతం అభివృద్ధి జరిగిందని ఇంకా 40 శాతం అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా వచ్చిన నిధులతో చేపట్టిన వంటగది డైనింగ్ హాల్ లాంటి అభివృద్ధి పనులను ప్రారంభించారు విద్యార్థులకు తానే స్వయంగా డైనింగ్ హాల్లో భోజనం వడ్డించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బషీరుద్దీన్ ఎంపీడీవో భాస్కరరావు డి ఈ దేవేందర్ ఏపీఎం సుధాకర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి మాజీ సర్పంచులు వెంకటేశ్వరరావు కొండ తిరుపతి గౌడ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుగ్యాల సంతోష్ రావు మాజీ సింగిల్విండో చైర్మన్ నరహరి సుధాకర్ రెడ్డి మాజీ ఉపసర్పంచి వెంకటేశ్వరరావు పరశురాములు గౌడ్ సుల్తాన్పూర్ మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు సంపత్ రావు పుల్లారావు పరశురాములు గౌడ్ రాజిరెడ్డి దేవరాజు అమ్ముల రమేష్ సింగిల్ విండో డైరెక్టర్ ఏలేటి వెంకటరెడ్డి ఎంఈఓ నరేంద్ర చారి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అప్పిడి సంతోష్ రెడ్డి లతో పాటు ఉపాధ్యాయులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## నేడే భూభారతిపై అవగాహన సదస్సు.తహసిల్దార్. సునీత

ఓదెల ప్రభాతవార్త.

ఓదెల మండ్నల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సునీత మాట్లాడుతూ 24042025 గురువారం ఉదయం 10:00 గంటలకు మండల కేంద్రంలోని లక్ష్మీ ృ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో భూభారతి పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆధ్వర్యంలో ఓదెల మండల కేంద్రంలో లక్ష్మీ ృ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో భూభారతి పై అవగాహన సదస్సు నిర్వహించబడుతుందని ఇట్టి కార్యక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతు సంఘాలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసిల్దార్ కోరారు

## ఇంటర్ ప్రథమ, ద్వితీయ లో బాగా తగ్గిన ఉత్తీర్ణత శాతం

### వెనుకబడిన మోడల్ స్కూల్, అదే బాటలో జూనియర్ కళాశాల

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలంలోని మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరానికి సంబందించిన ఫలితాలను మంగళవారం రోజున విద్యా శాఖ విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ సారి ఫలితాల ఉత్తీర్ణత శాతం బాగా పడిపోయి ఎక్కువ మంది విద్యార్థులు ఫెయిల్ కావడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇందులో చెప్పుకోదగిన ర్యాంకులు కూడా రాకపోవడం గమనార్హం. ఇక ఫలితాల ఉత్తీర్ణత శాతం వివరాలు చూస్తే ముల్కనూర్ మోడల్ స్కూల్ ప్రథమ సంవత్సరం హాజరు 85, ఉత్తీర్ణత 30,ఫెయిల్ 55కాగా మొత్తంగా 35!! ఫలితం, ద్వితీయం లో హాజరు 67, ఉత్తీర్ణత 48, ఫెయిల్ 19 కాగా 72!! ఫలితం రాగా చిగురుమామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రథమ సంవత్సరం హాజరు 41, ఉత్తీర్ణత 06, ఫెయిల్ 35 కాగా మొత్తంగా 15!! ఫలితం, ద్వితీయంలో హాజరు 51, ఉత్తీర్ణత 20, ఫెయిల్ 31 కాగా మొత్తంగా 39!! ఫలితాలు వచ్చినట్లు ఆయా శాఖలు సమాచారం అందించాయి. గత సంవత్సరం తో పోల్చితే ఈ సారి ఫలితాలు బాగా తగ్గిపోవడమే కాకుండా సుమారు 140 మందికి పైగా విద్యార్థులు ఫెయిల్ అవడం పట్ల ఆయా పాఠశాల, కళాశాల యాజమాన్యాలు, తల్లిదండ్రులు బాధను, అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను ధ్వంసం చేస్తే చర్యలు ఎస్సై సందేబోయిన శ్రీనివాస్

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను ధ్వంసం చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై సందేబోయిన శ్రీనివాస్ తెలిపారు. వీరు మాట్లాడుతూ




పాఠశాలలకు విద్యాశాఖ వేసవి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో గ్రామాల్లో ఉన్నటువంటి, గ్రామానికి వెలుపల ఉన్న పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలు, మద్యం సేవించడాలు, గధుల తలుపులు, కిటికీలు పగులగొట్టినా, మరుగుదొడ్లు, మూత్ర శాలలు అపరి శుభ్రం చేసినా చర్యలు తప్పవని అంటున్నారు. ఇందుర్తి పాఠశాలలో ఇప్పటికే పాఠశాలను ధ్వంసం చేయడం, జెండా గద్దెపై బీరు బాటిళ్లను ఉంచడం, గధుల్లోని ఫ్యాన్లను విరగొట్టడం, మద్యం సేవించి బీరు బాటీళ్లను సైతం అక్కడే వదిలి వెళ్ళారని, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారి ఆకతాయి, వికృత చేష్టలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఎస్సై అంటున్నారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసినట్లు పోలీసు విచారణ లో తేలిన వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. మీ గ్రామం లో కూడా ఇలాంటి ఇబ్బందికర వాతావరణం కనిపిస్తే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని ఎస్సై సందేబోయిన శ్రీనివాస్ కోరుతున్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

చింతకుంప్రభాతవార్త ఎలిగేడు

రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు బుధవారం ఎలిగేడు మండలం బురహాన్ మియాపేట సుల్తాన్పూర్ గ్రామాల్లో సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ గోపు విజయ భాస్కర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాల్లో గింజ కటింగ్ లేకుండా రైతుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు అమ్మిన రైతుల ధాన్యాన్ని ఆన్లైన్ చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు తొందరగా పడేలా చర్యలు తీసుకోవాలన్నారు వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ సుధాకర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకుడు సంతోష్ రావు వెంకటేష్ గౌడ్, వెంకటరెడ్డి సీఈఓ విక్రములతోపాటు రైతులు పాల్గొన్నారు



# కరీంనగర్ వార్త



## ఎఎన్‌సీలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

నగరంలోని ఎఎన్‌సీ పాఠశాలలో శ్రేష్ఠత ఉత్సవం పేరుతో వార్షిక దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ బుర్రా మధుసూధన్‌రెడ్డి ముక్య అతిధిగా హాజరైయ్యారు. ఈ



కార్యక్రమంలో పాటశాల చైర్మన్ మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి,సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి వేడుకని ప్రారంభించారు. అనంతరం చిన్నారులు వివిధ కళల నృత్యాలని ప్రదర్శించి చూపరులని ఆకట్టుకన్నారు. ఈ వేడుకలో తల్లితండ్రులు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ తక్కువ సమయంలో చిన్నారులు నృత్యాలని నేర్చుకొని పాటలతో నాటికలతో ఎక్సలెన్స్ వేడుకని విజయవంతం చేసారని అన్నారు....

## ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి నివాళి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

సమాజంలో శాంతి సామరస్యానికి ప్రతి ఒక్కరు చేయూతనిందించాలని అల్ఫోర్స్ విద్యా సంస్థలు అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో భగత్ నగర్ లోని అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాల ప్రాంగణంలో పహల్గామ్ మృతులకు సంతాప సూచకంగా నిర్వహించిన కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడారు. ఉగ్రవాదుల దాడి పిరికి చర్య అని, అమాయకులను బలి చేయడం దుశ్చర్య విచారకరమన్నారు. అభివృద్ధి చెందుతున్నటువంటి భారతదేశంలో ఈ విధమైన సంఘటనలు అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువత ఇటువంటి చర్యలను తిప్పి కొట్టాలన్నారు. సైనికులకు బాసటగా నిలిచి దేశ రక్షణకు అన్ని వేళలో సిద్ధంగా ఉండాలని చెప్పారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పురావృతం కాకుండా జాతీయస్థాయిలో కీలకంగా వ్యవహరిస్తున్నటువంటి జాతీయ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ వారు మరిన్ని కఠినతరమైన చర్యలను రూపొందించాలని అన్నారు. భారతదేశానికి రక్షణ కవచంగా అన్నివేళలో సేవలందించడానికి మేము సైతం అంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో భాగంగా వృద్ధుల కుటుంబాలకు కుటుంబాలకు మేము అండగా ఉంటామని తెలుపుతూ మృతులకు సంతాప సూచకంగా రెండు నిమిషాలు మోనం పాటించారు. అదేవిధంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఉద్దేశంతో కొవ్వొత్తులను వెలిగించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# డిసిసి రేసులో.. ఓడితల ప్రణవ్..
# ఢిల్లీకి చేరిన ముగ్గురు అభ్యర్థుల పేర్లు..
## వారం రోజుల్లో ప్రకటన..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కరీంనగర్ కొత్త జిల్లా పరిధిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర పిసిసి అధిష్టానం ఇప్పటికే పలుమార్లు తీవ్రస్థాయిలో కసరత్తులు చేసింది. జిల్లాలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి పోటీ ఉన్న తరుణంలో భారతీయ జనతా పార్టీ సైతం తన బలాన్ని గ్రామస్థాయి నుండి ఒక్కొక్క మెట్టుగా బలపడడంతో, జిల్లాలో పొంచి ఉన్న ప్రమాదాన్ని పసిగట్టిన ఏఐసిసి, పిసిసి వర్గాలు కరీంనగర్ డిస్ట్రిక్ కాంగ్రెస్ కమిటీ పూర్తి శాతం బలోపేతం చేయడానికి, పలు సంస్థల సర్వేల ఆధారంగా ఓసి సామాజిక వర్గం నుండి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్, విద్యావంతుడు, వయస్సులో పిన్నవాడైన గతంలో హుస్నాబాద్ నియోజకవర్గం నుండి పలుమార్లు తన అన్న సతీష్‌కుమార్ గెలుపు కోసం తనదైన శైలిలో కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహించి, మూడు సార్లు విజయాన్ని అందించిన అనుభవం, హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి, నాటి నుండి నేటి వరకు నియోజకవర్గాన్ని ఒక తాటిపై తీసుకువచ్చి నడిపిస్తున్న ఓర్పు, నేర్పు కల్గిన నాయకుడని, ఓసి సామాజిక వర్గం నుండి ప్రణవ్‌ను ఎంపిక చేయగా, దళిత సామాజిక వర్గం నుండి ప్రస్తుత డిసిసి అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు మాస్ లీడర్‌గా, వైద్యుడిగా ప్రజల్లో పేరున కవ్వంపల్లి సత్యనారయణను, ఎస్సి సామాజిక వర్గం నుండి పిసిసి పరిగణలోకి తీసుకున్నారు. ఇంత కాలంగా కరీంనగర్ కొత్త జిల్లా పరిధిలోని నాలుగు శాసనసభ స్థానాలలో రెండు కాంగ్రెస్ పార్టీ గెలుపొందగా, కరీంనగర్, హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకున్న పిసిసి అధిష్టానం కరీంనగర్ జిల్లాను మరింత బలోపేతం చేసేందుకు ఏఐసిసి, పిసిసి సూచనలు ఎప్పటికప్పుడు పరిగణలోకి తీసుకుంటూ ఎస్సి సామాజిక వర్గం నుండి కవ్వంపల్లి సత్యనారయణను పరిగణలోకి తీసుకుంది. ఇది ఇలా ఉండగా, చొప్పదండి నియోజకవర్గం నుండి ప్రస్తుతం కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా విధులు నిర్వర్తిస్తున్న సత్తు మల్లేష్‌కు అపర అనుభవంతో పాటు రాష్ట్ర పిసిసి అధిష్టానంలో కార్యదర్శిగా గతంలో పనిచేసిన అనుభవం ఉండగా, కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని, పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బిసి సామాజిక వర్గానికి చెందిన సత్తు మల్లేష్ పేరును సైతం పిసిసి అధిష్టానం పరిగణలోకి తీసుకుని, ఈ మూడు సామాజిక వర్గాలకు చెందిన ఓడితల ప్రణవ్ (ఓసి), కవ్వంపల్లి సత్యనారయణ (ఎస్సి), సత్తు మల్లేష్ (బిసి) లను ఎంపిక చేసుకుని, మంగళవారం రాత్రే ఈ ముగ్గురు పేర్లను ఖరారు చేసి, పిసిసి అధిష్టానం గాంధీభవన్ నుండి ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖార్గే కార్యాలయం ఢిల్లీకి ఈ ముగ్గురు అభ్యర్థుల పేర్లు సీల్డ్ కవర్ల చేరినట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయ సమాచారం అందింది. ఈ ముగ్గురు అభ్యర్థులలో ఏఐసిసి అధిష్టానం సామాజిక వర్గాలుగా కసరత్తు చేసి, కాంగ్రెస్ పార్టీకి మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు కరీంనగర్ పాత జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌ల ఆశీస్సులు ఎవరికి ఉంటే.. వారిలో ఒకరికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి వస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు వారి అభిప్రాయాలను వెల్లబుచ్చుతున్నారు. జిల్లాలోని ఈ ముగ్గురు అభ్యర్థులలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితమైన వ్యక్తి కూడా ఉండడంతో ఊహాగాణాలు పెరిగిపోయాయి. గాంధీభవన్ సమీకరణాల ప్రకారంగా ఢిల్లీకి చేరిన ముగ్గురు నేతల పేర్లలో సమర్థవంతమైన ప్రజల్లో గుర్తింపు ఉన్న వ్యక్తిని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సూచనల మేరకే అధ్యక్షున్ని ఈ వారం రోజుల్లో ఎంపిక చేయనున్నట్లు సమాచారం.





# ఎమ్మెల్యే పదవి అడ్డుపెట్టుకుని కౌశిక్‌రెడ్డి..
## చేస్తున్న అరచకాలు మానుకోవాలి.. ఓడితల ప్రణవ్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డిపై హన్మకొండ జిల్లా సుబేదారి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కావడం, ఆయన అరచకాలకు దర్పణం అని, ఇప్పటికైన కౌశిక్ తన పద్దతులు మార్చుకోవాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఓడితల ప్రణవ్ అన్నారు. బుధవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రణవ్ మాట్లాడుతూ ముందుగా జమ్ము-కాశ్మీర్‌లోని పహాల్గంలో ఉగ్రవాదుల కాల్పులు మృతి చెందిన 26మంది భారతీయుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు ప్రణవ్ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. దేశంలో ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పీకివేయాలని, ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రణవ్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

అనంతరం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై కమలాపూర్ మండలం వంగపల్లి - గండేడు గ్రామాల మధ్యన ఉన్న గ్రానేట్ వ్యాపారి మనోజ్‌రెడ్డి సతీమణి తన భర్తను ఎమ్మెల్యే డబ్బుల కోసం బెదిరించారని, మానసికంగా చితికిపోతున్నామని ఆమె ఎమ్మెల్యేపై ఫిర్యాదు చేసారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తన పద్దతులను మానుకోవాలని ప్రజలను, వ్యాపార వర్గాలను భయభ్రాంతులకు గురిచేయవద్దని ప్రణవ్ హితవు పలికారు. మనోజ్‌రెడ్డిని డబ్బులు డిమాండ్ చేస్తూ, బూతు మాటలు మాట్లాడడం సరైనది కాదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో అదికారంలో ఉన్నప్పుడు ఇలాంటి ఆగడాలు ఇంకెన్ని చేసాడోనని, ప్రతిపక్షంలో ఉండి ఇప్పుడే ఇలా ప్రవర్తిస్తున్నడండే అప్పటి పరిస్థితులు అంచనాలు వేయాలని ప్రణవ్ అన్నారు. ఈ నెల 27వ తారీఖున జరుగనున్న బిఆర్ఎస్ రైతోత్సవ సభ కోసం ఈ వసూళ్లు చేపట్టారా..? ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి కేటిఆర్‌కు సన్నిహితుహితుడా...? అని ప్రణవ్ ప్రశ్నించారు. బిఆర్ఎస్ పాలనతో 10 ఏళ్లు దోచుకుతీన్నారు. అది చాలక ప్రజలపై దోపిడికి దిగారా.. అంటూ ప్రణవ్ డిమాండ్ చేసారు. కౌశిక్‌రెడ్డి నాటి నుండి నేటి వరకు రాష్ట్రంలో

వివాదస్పదుడిగానే మిగిలిపోయారని, గతంలో మహిళా గవర్నర్ విషయంలో, ముదిరాజ్ కులస్తులను దూషించిన విషయంలోను, తన డ్రైవర్ విషయంలోను, సహాచర ఎమ్మెల్యే విషయంలోను, ఇప్పుడు ఒక వ్యాపారి విషయంలోను తన తీరు మారాలేదని, తన వ్యవహార శైలి హుజురాబాద్ ప్రజలకు, రాష్ట్ర ప్రజానికాలనికి నచ్చలేదన్నారు. కౌశిక్‌రెడ్డి తక్షణమే రాజానామా చేసి హుజురాబాద్ ప్రజలకు క్షమపణలు చెప్పాలని ప్రణవ్ డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో పిసిసి అధికార ప్రతినిధి పత్తి కృష్ణారెడ్డి, కమలాపూర్ మార్కెట్ చైర్మన్ ఝాన్సీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్వామి రెడ్డి, తౌటం రవీందర్, ఇమ్రాన్, పుల్లరాధ, కొల్లూరి కిరణ్, భిక్షపతిలతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.



# పహాల్గ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన యువజన కాంగ్రెస్ నేతలు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

జమ్ము కాశ్మీర్‌లోని పహాల్గం ప్రాంతంలో మంగళవారం ఉగ్రమూకలు పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 26మందిని పొట్టన పెట్టుకున్న సంఘటనను హుజురాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శనిగరం తరుణ్‌కుమార్, జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్‌లు తీవ్రంగా ఖండించారు. ఈ దాడి దేశ భద్రత వైఫల్యానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, తరుణ్, సాగర్‌లు డిమాండ్ చేసారు. ఈ దాడి మానవత్వాన్ని మంటకలిపిందని, కుటుంబాలతో, పిల్లపాపలతో విహారానికి వెళ్లి పర్యాటకులపై జరిగిన ఈ కీరాతక చర్య మానవత్వానికి మాయని మచ్చ అని, యువజన కాంగ్రెస్ నేతలు ఆందోళన వ్యక్తం చేసారు. కేంద్ర ప్రభుత్వ నిఘా వ్యవస్థ వైఫల్యానికి ఈ సంఘటన సజీవ సాక్షమని, కేంద్ర ప్రభుత్వం భద్రత విభాగాన్ని సూక్ష్మకోణంలో పరిక్షించి, మరింత బలోపేతం చేయవల్సిన అవసరం ఉందని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని, మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆదుకోవాలని తరుణ్, సాగర్‌లు డిమాండ్ చేసారు. ఈ ఉగ్రదాడిని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరుపున బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని తరుణ్‌కుమార్, సాగర్‌లు పేర్కొన్నారు.

హుజూరాబాద వార్త

# జమ్మూ - కాశ్మీర్‌లో ఉగ్ర మూకల దాడిని ఖండిస్తూ బిజెపి నిరసన, క్యాండిల్ ర్యాలీ...

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

జమ్మూ - కాశ్మీర్ పహాల్గాం లో ఉగ్రమూకల దాడిని ఖండిస్తూ బిజెపి హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, మండల ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి, మోడపు వినయ్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం హుజురాబాద్ పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో భారీ నిరసన




కార్యక్రమం నిర్వహించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జమ్మూ - కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే దాడిలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా అన్నదమ్ముళ్లగా కలిసిమెలిసి బతుకుతున్న భారతదేశంలో మతం పేరుతో ఉగ్ర మూకలు మరణ హోమం సృష్టించాలనుకోవడం అవివేకమన్నారు. పర్యాటకులను, సామాన్య ప్రజలను చుట్టూ ముట్టి ఆటవికంగా హత్య చేసి గెలిచామనుకోవడం పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఉగ్రవాదులు ఇలాంటి దొంగ దెబ్బలతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరని, భారతదేశం ఎవరికి తలవంచదని, ధైర్యంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, కౌన్సిలర్ వెంకటరెడ్డి, నల్ల సుమన్, చైతన్య శక్తి కేంద్ర ఇంచార్జీలు తిప్పబత్తిని రాజు, యాంసాని శశిధర్, అంతటి వాసు, గంట సంపత్, నరాల రాజశేఖర్, కొలిపాక వెంకటేష్, సీనియర్ నాయకులు కొలిపాక శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు, కార్యవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 25న భూ భారతిపై అవగాహన సదస్సు
## -- జమ్మికుంట మండల తహాశీల్దార్ రమేష్ బాబు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

ఈనెల 25న శుక్రవారం ఉదయం 10 గంటలకు జమ్మికుంట పట్టణంలోని పాత మున్సిపాలిటీ కార్యాలయం కాంప్లెక్స్ లో భూ భారతిపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జమ్మికుంట మండల తహాశీల్దార్ రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత, మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఏఐటియుసి ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కృషి

**ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్**

గోదావరిఖని,ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను సింగరేణి లో జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ కార్మికుల కు పిలుపు నిచ్చారు.బుధవారం గోదావరిఖని భాస్కరరావు భవన్లో జరిగిన ఏఐటియుసి ప్రెస్ మీట్ లో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ, దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల ను ప్రైవేటీకరణ చేసేందుకు చర్యలను వేగవంతం చేస్తోందని ఆయన ఆరోపించారు. దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు నుంచే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి, కార్మికులను కట్టు బానిసలుగా మార్చే కుట్ర చేస్తుందని ఆయన కేంద్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తన అధికారాన్ని ఉపయోగించి పేద ప్రజల కడుపు కొట్టి కార్పొరేట్ కంపెనీల కు దోచి పెడుతుందని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా మే 20వ తేదీన దేశవ్యాప్త సమ్మె చేపట్టాలని అన్ని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. కొత్త గనుల కోసం, సంస్థ పరిరక్షణ, కార్మిక హక్కుల సాధన కోసం, యువ కార్మికుల ఉద్యోగ భద్రత కోసం జరిగే ఈ సమ్మెలో సింగరేణి కార్మికులు , కాంట్రాక్టు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా సింగరేణి ఎన్నికల్లో ఏఐటియుసి కార్మికుల కు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం యాజమాన్యం తో స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో మాట్లాడి పరిష్కారం చేస్తామని, చట్ట ప్రకారం న్యాయ బద్దం గా సమస్యల పరిష్కారానికి ఆలస్యమైన కృషి చేస్తామని ఆయన అన్నారు. కొన్ని కార్మిక సంఘాలు కార్మికుల సమస్యల పరిష్కారం లో మేమే సాధించామని, ప్రభుత్వం తో మాట్లాడినామని దుష్ప్రచారం చేస్తున్నాయని, వాటిని కార్మికులు నమ్మొద్దని, ఎవరు ప్రభుత్వం తో మాట్లడడం లేదని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి నిరంతరం యాజమాన్యం తో మాట్లాడ్డం జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా కార్మికుల సోంత ఇంటి పథకం అమలు కోసం యాజమాన్యం కమిటీ వేసి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చిందని ఆయన అన్నారు. అలవెన్సుల పై ఆదాయపు పన్ను ను మినహాయింపు కోసం కమిటీ వేసిందని, ఆ సమస్య త్వరలో పరిష్కారం అవుతుందని ఆయన అన్నారు. కార్మికుల కు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లో కార్పొరేట్ హాస్పిటల్ ను యాజమాన్యం ఏర్పాటు చేయాలని అడగడం జరిగిందని, ఇట్టి సమస్య పరిష్కారం అవుతుందని ఆయన అన్నారు. కార్మికుల పిల్లలకు మెరుగైన విద్యను అందించేందుకు సిబిఎస్ఇ సిలబస్ ను ప్రవేశ పెట్టాలని ఏఐటియుసి డిమాండ్ చేయగా, యాజమాన్యం అంగీకరించి, ఈ విద్యా సంవత్సరం ఎ ఈ సమావేశంలో ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి, కే స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి అరెల్లి పోషం, నాయకులు రంగు శ్రీనివాస్,గోసిక మోహన్, కే.కనక రాజు, ఎం.ఎ. గౌస్, దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తభితా ఆశ్రమంలో జక్కన దంపతుల సేవా కార్యక్రమం

పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త:

ముఖ్య అతిథిగా బిజెపి రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి.స్థానిక తభితా ఆశ్రమంలో జక్కన బాలు-రాజ్యలక్ష్మి మ్ర దంపతులు తమ వివాహ వార్షికోత్స వాన్ని పురస్కరించుకొని ఆదర్శ ప్రాయంగా సేవా కార్యక్రమం నిర్వహిం చారు. ఆశ్రమంలోని చిన్నారులకు అన్న దానం చేసి ఆశ్రమానికి 50 కేజీల బియ్యాన్ని అందజేసి,తమ ప్రత్యేక దినాన్ని మంచి సేవా కార్యక్రమంతో మలచుకున్నారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి బీజేపీ రామగుండం ఇంచార్జ్ శ్రీమతి కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారులతో కలిసి భోజనం చేసి ఆ రోజంతా ఉత్సా హంగా గడిపారు.ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ.ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకం అన్నారు. జక్కన దంపతులు తమ వ్యక్తిగత ఆనందాన్ని సమాజ సేవతో మిళితం చేయడం అభినందనీయం అన్నారు. ప్రతి సంవత్స రం వారి వివాహ వార్షికోత్స వాన్ని కొంత ప్రత్యేకంగా జరుపుకుంటూ. ఈరోజు స్థానిక తబితా ఆశ్రమ చిన్నారులకు అన్నదానం చేయాలని నిర్ణయించు కున్నందుకు బాలు దంపతులకి అభినందనలు తెలిపారు.ఈ చిన్నారులకు ఒక తల్లిదండ్రుల్లాంటి



ఆశ్రయం కల్పిస్తున్న తభితా ఆశ్రమ నిర్వాహకులు వీరేందర్ నాయక్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌస్ ,ఉమర్, కర్నాకర్,సల్మాన్,నాగరాజు,సురేష్,ప్రశాంత్,సంత ోష్ మరియు ఆశ్రమ నిర్వాహకులు మరియు జక్కన దంపతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సుల్తాన్పూర్ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

ప్రభాతవార్త-ఎలిగేడు:

ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రాత్రి ఘనంగా వార్షికోత్స వ వేడుకల్ని నిర్వహించారు ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని ఆకట్టుకున్నాయి ప్రధానోపాధ్యాయుడు అప్పిడి సంతోష్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సాంస్కృతిక కార్యక్రమాలను పర్యవేక్షి ంచడంతో విద్యార్థులు ఆటపాటలతో పలువురిని ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా ఎంఈఓ నరేంద్ర చారి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటలు పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు రాణించాలన్నారు పిల్లలపై తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు పిల్లలు చెడు అలవాట్లకు లోను కాకుండా తల్లిదండ్రులు పర్యవేక్షి ంచాలని సూచించారు ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని కోరారు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ అర్చన పెల్లి వెంకటేశ్వరరావు మాజీ ఎంపీపీ తాను పార్టీ స్రవంతి మోహన్రావు కాంప్లెక్స్ హెచ్ఎం దేవేందర్ రావు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ భాగ్యలక్ష్మి మ్ర విశిష్ట అతిథులుగా జి బాలకృష్ణ వెంకటేశ్వర రెడ్డి హరీష్, రాజేశములతో పాటు పిల్లలు తల్లిదండ్రులు



# హిందువులపై దాడికి నిరసనగా రాస్తారోకో దిష్టిబొమ్మ దగ్ధం

ఓదెల ప్రభాతవార్త:



జమ్మూకాశ్మీర్ ఆనంతనాగ్ జిల్లాలో,కేవలం హిందువులే లక్ష ్యంగా, హిందువులపై మంగళవారం జరిగిన ఉగ్రదాడులకు నిరసనగా ,రాష్ట్ర పార్టీ సూచనల మేరకు ఓదెల మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కారెంగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు అదేవిధంగా కొలనూరు గ్రామంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేసినారుఈ కార్యక్రమంలో ఓదెల మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్, పెద్దపల్లి రూలర్ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్, ఓదెల మండల ప్రధాన కార్యదర్శి తీర్థాల కుమారస్వామి, మెరుగు సారంగం, రాంనేని రాజేంద్రప్రసాద్, మద్దెల అజయ్, శాతల్ల కుమార్, వంగరి చందు,క్యాతం మల్లేష్, రామినేని శివ, పడాల శ్రీధర్, గుడ్ల సతీష్, పూదరి హరీష్, డా,, మల్లేష్, చిన్నంత సత్యనారాయణ, రామినేని రాజు, దేవరాజ్ అదేవిధంగా కొలనూరులో పాల్గొన్న బిజెపి సీనియర్ ఎండి తాజుద్దీన్ పుల్ల సదయ్య దాత రాకేష్ పృథ్వీరాజ్ గోపు మల్లారెడ్డి కొంగరి అనిల్ కలకొండ సంపత్ రెడ్డి పర్ష కృష్ణ కొల్లూరు మదనయ్య గిట్ల వేణు రెడ్డి చీరాల సుమన్ మెరుగు రాజేశం ఎలువక రాములు తదితరులు పాల్గొన్నారు

# పెద్దపల్లి వార్త

## చిత్రకారుడు చిత్రలేఖనం ద్వారా నివాళులు

జూలపల్లి,ప్రభాతవార్త:



జమ్మూ కాశ్మీర్ లోని పహాల్ గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన 30 మంది టూరిస్టులకు అశ్రునివాళిగా పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం పెద్దాపూర్ కు చెందిన కవి,చిత్రకారుడు గుండు రమణయ్య స్పందించి తన చిత్రలేఖనం ద్వారా నివాళులు అర్పించారు.ఈ చిత్రంలో ఉగ్రవాదులు దాడి చేస్తే మరణించిన వారు,భారతమాత కన్నీళ్లు పెట్టుకున్నట్లుగా,అలాగే ప్రపంచ దేశాలు మొత్తం తమ నివాళులు అర్పించినట్లు,శాంతి పావురం గాయపడినట్లు ఈ చిత్రంలో చిత్రించారు.ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ ఈ సంఘటనను అందరూ ఖండించాల్సి న అవసరం ఉన్నదని పేర్కొన్నారు.దేశ ప్రజలంతా ధైర్యంగా ఉండాలని అన్నారు.భారత సైనికులు ఉగ్రవాద చర్యను తిప్పికొట్టాలని ప్రజలు ఆశిస్తున్నారు.

## అంగన్వాడి లో పోషణ అభియాన్

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం చీమలపేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బాలింత తల్లులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని,పిల్లలకు పాలు, గుడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రాజమణి,బాలింతలు,గర్భిణీ స్త్రీలు గ్రామస్తులు ఉన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఐపీఎస్ పాఠశాల పూర్వ విద్యార్థుల ప్రతిభ

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ ఫలితాల్లో వివిధ కళాశాలలో చదువుతున్న ఐపీఎస్ పాఠశాల పూర్వ విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించి విజయ దుందుభి మోగించారు. లయన్స్ క్లబ్, ఇండియన్ పబ్లిక్ పాఠశాల సంయుక్తంగా ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలలో మంచి ఫలితాలను సాధించినందుకు గర్విస్తూ తల్లిదండ్రుల ఆశలు ఆశయాలను నెరవేర్చాలని కోరారు. భవిష్యత్తులో చక్కటి ప్రతిభ పాటవాలు ప్రదర్శిస్తూ, ఉత్తమ పౌరులుగా సమాజం గర్వించే విధంగా తయారవ్వాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల మేలుకోరే ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండ్నల రైతుల అభివృద్ధి కోసం రైతుల మేలుకోరేది పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అని పోత్కపల్లి మాజీ సర్పంచ్ డాక్టర్ రాజయ్య పేర్కొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో రైతులు పండించిన వరి ధాన్యానికి కటింగ్ ల పేరుతో రైతులను మోసం చేశారని ఆ మోసంలో నేను కూడా ఒక్కడిని అని చెప్పడానికే నాకు బాధగా ఉందని అన్నారు అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుండి పెద్దపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రైతులు పండించే పంటలకు సరిపడా కెనాల్ నీళ్లు అందించడమే కాకుండా రైతులు పండించిన వరి ధాన్యానికి కూడా ఒక గింజ కటింగ్ కాకుండా కొనుగోలు చేయాలని అధికారులతో మాట్లాడి ధాన్యాన్ని కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తున్న ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు మండల రైతుల తరఫున హృదయపూర్వక ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# భూ భారతితో పొరపాట్ల సవరణకు అవకాశం

### రైతు భూములకు భరోసా
### ఆధారాలతో దరఖాస్తు చేస్తే భూసమస్య పరిష్కారం
### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

చొప్పదండి ప్రభాతవార్త





రైతుల భూములకు సంబంధించి పాస్ పుస్తకాల్లో పొరపాట్ల సవరణకు భూభారతి చట్టంలో అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)2025 పై బుధవారం చొప్పదండిలోని జి ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా లభించనుందని అన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఆధారాలతో దరఖాస్తు చేస్తే పాస్ పుస్తకాల్లోని తప్పులను సవరిస్తామని తెలిపారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టాలు ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. గతంలో తహసిల్దారు పరిష్కరించే చిన్న చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని, వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయికి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని దీనివల్ల భూమికి సంబంధించిన చిన్న సమస్యలు మండల స్థాయిలోని సత్వరం పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. ధరణిలో భూ సమస్యల పరిష్కారానికి ఎటువంటి నియమ నిబంధనలు లేకపోవడంతో రైతులు, అధికారులు తీవ్ర సమస్యలు ఎదుర్కొన్నారని తెలిపారు. రైతులు తమ భూమిని తాము అవసరానికి అమ్ముకునే పరిస్థితి కూడా ఉండేది కాదని అన్నారు. ధరణిలో సవరణకు, సమస్యల పరిష్కారానికి, కింది స్థాయి అధికారులకు ఎటువంటి అధికారాలూ లేనందున వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉండేవని, ఆరు నెలల క్రితం అధికారాలు విభజించడం ద్వారా సమస్యలు త్వరగా పరిష్కారం అవుతున్నాయని అన్నారు. ఇలఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్ మాట్లాడుతూ భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నవీన్ కుమార్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొత్తూరి మహేష్, వ్యవసాయ అదనపు సహాయ సంచాలకులు ప్రియదర్శిని, మండల ప్రత్యేక అధికారి తిరుపతిరావు, కొండగట్టు దేవాలయ ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, రెవిన్యూ, వ్యవసాయ, పంచాయతీ అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## మహిళలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలి

### అంగన్ వాడి సేవలను మహిళలు వినియోగించుకోవాలి
### జిల్లా కలెక్టర్ పమేల సత్పతి

చొప్పదండి ప్రభాతవార్త



మహిళలందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓషన్ పక్వాడ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు మహిళలందరూ ప్రభుత్వ ఆసుపత్రిలో నీ సేవలను వినియోగించుకోవాలని సూచించారు గర్భిణీ స్త్రీలు వైద్యులు సూచించిన సూచనలు తప్పకుండా పాటించాలని అన్నారు ప్రభుత్వాసుపత్రిలోనే చికిత్సలు పొందాలని సూచించారు అంగన్వాడి సేవలను గర్భవతులు తప్పకుండా వినియోగించుకోవాలని వారందించే పౌష్టికాహారాన్ని తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు మండల తహసీల్దార్ పి నవీన్ కుమార్ మండల ప్రత్యేక అధికారి తిరుపతిరావు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ బి డబ్ల్యు ఓ సరస్వతి ఐ సి డి ఎస్ సిడిపిఓ నర్సింగరాణి సూపర్వైజర్ కిరణ్ మై పలువురు అంగన్వాడి ఉపాధ్యాయులు ఆయాలు మహిళలు పాల్గొన్నారు

## కొంపల్లి లో మంజూరైన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం తక్కళ్లపల్లి సింగిల్ విండో పరిధిలోని లంబాడి పల్లి, కొంపల్లి గ్రామస్తుల కోరిక మేరకు కొంపల్లి లో నూతనంగా మంజూరు చేయించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు, రైతుల కోరిక మేరకు జిల్లా అడిషనల్ కలెక్టర్ నుండి ఎమ్మెల్యే సత్యం ప్రత్యేకించి కేంద్రం మంజూరు తీసుకురావడం పట్ల సింగిల్ విండో ఛైర్మన్ చంద్రశేఖర్, నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, తోపాటు గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు, కాగా కొత్తగా ఏర్పాటైన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు దొంగ ఆనంద్ రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ తోట్ల చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బత్తిని శ్రీనివాస్ మల్లేశ్వరి గౌడ్ , జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, ముత్యాల నరసింహారెడ్డి, గడిగొప్పుల రమేష్ ,కంచర్ల లక్ష్మణ చారి ,ముప్పరపు సాగర్ ,మేక లక్ష్మణ్, మరాటి లక్ష్మీనారాయణ, ఎడుపెల్లి చంద్రయ్య, తూకుంట్ల నరసింహారెడ్డి ,గుర్రం వెంకన్న, హరినాథ్, రవీందర్ రెడ్డి, కరుణాకర్ ,బివి రమణ, తదితరులు పాల్గొన్నారు

## వర్క్ సైట్ స్కూల్ నుసందర్శించిన జిల్లా కలెక్టర్

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి మండలం లోని ఇటుక బట్టీల కార్మికుల పిల్లల వర్క్ సైట్ స్కూలు జిల్లా పాలనాధికారి పమేల్ల సత్పతి బుధవారం సందర్శించారు. వారు పిల్లలతో పాఠశాలలో మధ్యాహ్న భోజనం యూనిఫార్మ్లు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆంగ్ల మా ధ్యమము లో బోధిస్తున్నందుకు సంతోషం వెలిబుచ్చారు. మే నెలలో కూడా ఈ పాఠశాల నడపాలని ఆదేశించారు. వీరి వెంట మండల తాసిల్దార్ నవీన్ కుమార్ మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షి త్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరేశం శ్రీనివాస్ సి ఆర్ పి రమేష్ పాల్గొన్నారు

## నేడు భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు

మల్యాల, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ హక్కుల పై ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై గురువారం మల్యాల మండలం ముత్యంపేటలోని ఫంక్షన్ హాల్లో ఉదయం 10 గంటలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మల్యాల తహసిల్దార్ మునీందర్ తెలిపారు, కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరవుతారని, మండలంలోని రైతులు ఈ కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు,

## ఇంటర్ విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే

రామడుగు ప్రభాతవార్త



,రామడుగు మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ సి ఈ సి విభాగంలో మొదటి సంవత్సరం పరీక్షలు రాసిన మోతె గ్రామానికి చెందిన భోగ వసంత వీరేశం దంపతుల కూతురు భోగ శ్రీజ రాష్ట్ర స్థాయిలోనే మొదటి ర్యాంకు సాధించిన నేపథ్యంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అభినందించి రూపా దేవి ఫౌండేషన్ ద్వారా 25 వేల రూపాయల చెక్కు ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో మరింత కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరుకుని కన్న తల్లిదండ్రులతో పాటు మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్ష వెలిబుచ్చారు. కార్యక్రమంలో రామడుగు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మనోజ్ ఉపాధ్యాయులు మాజీ ఎంపీపీ జవాజి హరీష్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి కాంగ్రెస్ నాయకులు బండారి భువన్ తడాగొండ హనుమంతు తదితరులు పాల్గొన్నారు

# గిరిజన బాలికల గురుకుల విద్యార్థులకు ఇంపాక్ట్ ఆధ్వర్యంలో ఉచిత మోటివేషన్ తరగతులు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లోని తెలంగాణ గిరిజన గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ (ఐసీఐ) రీజినల్ ప్రెసిడెంట్ శ్రీ కుతాడి తిరుపతి ఉచిత మోటివేషనల్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కుతాడి తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులకు ఇంటికి వెళ్తున్నారు సెలవులు 50రోజులు ఉన్నాయి కాబట్టి విద్యార్థుల యొక్క ఆలోచన విధానం ఒక్కరిలో ఒక్కో రకంగా ఉంటుంది కాబట్టి ఈ సెలవుల సమయం లో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి అని వారు ఏ విషయాలు ఎక్కువగా ఆలోచిస్తారో అవే పనులు చేస్తారు అని దానికి సంబంధించిన విషయాలు ఎక్కువ తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తారు అని అన్నారు ఎప్పుడు అయితే ఒక సరి అయిన లక్ష్యాన్ని ఏర్పరుచుకొని తమకు ఉన్న సమయాన్ని సరిగ్గా వినియోగించుకొంటే అప్పుడు విజయానికి దగ్గర అవుతారు అని అన్నారు. విద్యార్థులు సాధించలేనిది అంటూ ఏమి ఉండదన్నారు. ప్రస్తుతం పరిస్థితులలో చాలా మంది తమకు ఉన్న సమయాన్ని వారికీ అవసరం ఉన్న దానికోసం కాకుండా వారికి ఎలాంటి సంబంధం లేని దానికోసం వేస్ట్ చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు చదివిన విషయాలను మరిచిపోకుండా హాలిడేస్ తరువాత కొత్త తరగతి లోకి అడుగు పెడుతారు కాబట్టి ఈ సెలవుల సమయం లో కొత్త విషయాలు నేర్చుకోవాలన్నారు ఆరోగ్యం బాగా చూసుకోవాలన్నారు పెద్దలను గౌరవించడం నేర్చుకోవాలన్నారు. ఐసీఐ రీజినల్ డైరెక్టర్ ఆవుల సుధాకర్ గారు మాట్లాడుతూ సెలవుల సమయం లో తల్లిదండ్రుల కు చెదోడు వాదోడు గా ఉండాలని అమ్మ కు ఎప్పుడు సహాయం చేస్తూ ఉండాలన్నారు. బంధువులు, పెద్దలు మేచ్చుకునేలా తయారు అవ్వాలన్నారు ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ ప్రతిభ మేడం తో పాటు అధ్యాపకురాళ్లు , ఉపాధ్యాయులు హాజరు అయి ఐసీఐ రీజినల్ ప్రెసిడెంట్ కుతాడి తిరుపతి గారిని, ఐసీఐ రీజినల్ డైరెక్టర్ ఆవుల సుధాకర్ ను సన్మానించి సత్కరించారు.

## బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ జన్మదిన వేడుకలు

చందుర్తి,ఏప్రిల్ 23 ప్రభాతవార్త:



బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్షీ ్మనరసింహారావు 63వ జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ చల్మెడ ఆయురారోగ్యాలతో ఉండి ప్రజాసేవలో మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షి ంచారు,లక్షి ్మ నరసింహారావు ఆసుపత్రి నెలకొల్పి పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని కొనియాడారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్లు దప్పుల అశోక్, ఏనుగుల శ్రీనివాస్, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు ఈర్లపల్లి రాజు,మాజీ వైస్ ఎంపీపీ అబ్రహం, మాజీ సర్పంచులు మరాటి మల్లిక్, సంటి బాబురావు, కమలాకర్ రావు, దమ్మ అంజయ్య, కొమ్ము రమేష్ నాయకులు బైరగోని రమేష్,పెగ్గర్ల రమేష్ రావు,మల్యాల గంగనర్స య్య, ముద్ర కోల వెంకటేశం, స్వామి,ఆకుల ఎల్లయ్య,అంబిరి నరేష్, గబ్బర్ సింగ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మర్రిగడ్డ ప్రభుత్వ పాఠశాలకు సౌండ్స్ బహుకరణ

చందుర్తి ఏప్రిల్ 23 ప్రభాతవార్త:




చందుర్తి మండలం మర్రిగడ్డ( ఎస్సీ కాలనీ) ప్రాథమిక పాఠశాలకు ఇదే గ్రామానికి చెందిన కత్తి కవిత వేణు దంపతులు బుధవారం వైర్ లెస్ స్పీకర్ బాక్స్ సౌండ్స్ ను ప్రాథమిక పాఠశాల మర్రిగడ్డకు అందజేశారు, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు భార్గవి మాట్లాడుతూ పాఠశాల అభివృ ద్ధికి దాతలు మరింత ముందుకు రావాలన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామస్వామి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజన్న 29 రోజుల ఆదాయం 2 కోట్ల ఒక లక్ష 53 వేలు

వేములవాడ ప్రభాతవార్త:

దక్షి ణ కాశగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ హుండీలను బుధవారం ఓపెన్ లెక్కించారు 29 రోజులకు గాను రెండు కోట్ల 1 లక్ష 53 వేల 852 రూపాయల నగదు, 184 గ్రాముల బంగారం, 12 కిలోల 300 గ్రాముల వెండి సమకూరిందని ఆలయ ఈవో వినోద్ రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ ఈవో వినోద్ రెడ్డి, సహాయ కమిషనర్, జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్, ఎస్పీఎఫ్ సిబ్బంది, శివరామకృష్ణ భజన మండలి సేవాసమితి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకానికి ఇంటర్వ్యూలు

చందుర్తి ఏప్రిల్ 23 ప్రభాతవార్త:

చందుర్తి మండలంలో రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు, మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు, మండలంలో బండపల్లి,కిష్టం పేట, తిమ్మాపూర్,ఆశీరెడ్డి పల్లె గ్రామాలకు చెందిన వారికి ఇంటర్వ్యూ నిర్వహించారు, బండపల్లి గ్రామంలో 99 మందికి 88 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు, అలాగే కి ష్టంపేట గ్రామంలో 48 మందికి 38 మంది హాజరయ్యారు, తిమ్మాపూర్ 65మందికి 56 మంది ఇంటర్వ్యూ కు హాజరయ్యారు,ఆశీ రెడ్డిపల్లి లో 55 మందికి 39 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారు, వివిధ పథకాలకు దరఖాస్తులు చేసుకున్న వారికి ఆ పథకానికి సంబంధించి నైపుణ్యం పై ఇంటర్వ్యూ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో ప్రదీప్, రుద్రంగి,మల్యాల యూనియన్ బ్యాంక్ అధికారులు, ఐకేపీ ఏపీఎం రజిత , మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సివిల్ జడ్జిని సత్కరించిన బార్ అసోసియేషన్

వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడ సీనియర్ సివిల్ కోర్టులో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ ను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్ర మంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, తిరుమల గౌడ్, పెంట రాజు, నాగుల సంపత్ కుమార్, కనికరపు శ్రీనివాస్, బొజ్జ మహేందర్, రాజూరి రమేష్, బీమా మహేష్ బాబు, రాజశేఖర్, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, బూర సరిత, నాయిమా నాసారి పాల్గొన్నారు.

## విద్యుత్ స్థంభంపై నుండి కింద పడిన విద్యుత్ హెల్పర్‌ను పరామర్శించిన సెస్ డైరెక్టర్

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో సెస్ సంస్థలో విద్యుత్ హెల్పర్గా విధులు నిర్వహిస్తున్న నరేష్ ప్రమాధవశాత్తు వారం రోజుల క్రితం విద్యుత్ స్థంభంపై నుండి కింద పడి గాయాలు కావడంతో చికిత్స పొందుతున్న నరేష్ ను బుధవారం సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, సెస్ సిబ్బంది పరామర్శించారు. ఈసందర్భంగా సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం మాట్లాడుతూ ప్రమాదవశాత్తు విద్యుత్ స్థంభంపై నుండి కింద పడిన విద్యుత్ హెల్పర్ నరేష్కు వైద్య ఖర్చుల నిమిత్తంసెస్ సంస్థ పూర్తి బాద్యత తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ ఎఈ కుమారస్వామి, సెస్ సిబ్బంది ప్రశాంత్లతో పాతు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా చల్మెడ జన్మదిన వేడుకలు

కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్షీ ్మనరసింహారావు జన్మదిన వేడుకలను వేములవాడ పట్టణంలో బుధవారం పట్టణ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా రాజన్న ఆలయంలో స్వామివారికి కోడె మొక్కును చెల్లించుకున్నారు. అనంతరం గర్భగుడిలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి చల్మెడ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని శ్రీ రాజరాజేశ్వర స్వామిని వేడుకున్నామన్నారు. అనంతరం ఆలయం ముందు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, పోలాస నరేందర్, మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్, సిరిగిరి చందు, మారం కుమార్, గోలి మహేష్, కుమ్మరి శ్రీనివాస్, జోగిని శంకర్, నాయకులు నీలం శేఖర్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ముద్ర కోల వెంకటేశం, కమలాకర్ రెడ్డి, అంజద్ పాషా, గుడిసె సదానందం, మాడిశెట్టి కృపాల్, చేపూరి రవి, పైడి శ్రీనివాస్,పోతు అనిల్ కుమార్, వెంకట్ రెడ్డి, రవిచంద్ర గౌడ్, సయ్యద్ బాబా, రఫీక్, దేవరాజు, బత్తుల మహేందర్, సంతోష్, పార్వతి మహేష్, సాయి, ప్రమోద్, సాయి పటేల్ , తదితరులు పాల్గొన్నారు.

## పేదవారికి అల్పాహారం అందజేసిన హింగే కుమార్

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



టిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్షీ ్మనరసింహారావు జన్మదిన సందర్భంగా బుధవారం సీనియర్ నాయకులు హింగే కుమార్ రాజన్న ఆలయం ముందు భాగంలో పేదవారికి అల్పాహారం పంపిణీ చేశారు. మా ప్రియతమ నాయకులు చల్మెడ జన్మదినం సందర్భంగా పేదవారికి అల్పాహారం పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో జిల్లా జడ్జి నీరజ

వేములవాడ ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారిని బుధవారం జిల్లా ప్రిన్సిపల్ జడ్జి నీరజ దర్శించు కున్నారు. ఆలయ ప్రాంగ ణంలోకి చేరుకున్న జడ్జికి ఈవో వినోద్ రెడ్డి, వేములవాడ సబ్ కోర్టు జడ్జి అజయ్, జూనియర్ సివిల్ జడ్జి జ్యోతి కిరణ్ పూల మొక్క అందించి స్వాగతం పలికారు. ఆలయంలోకి చేరుకున్న జడ్జికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకుని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం స్వామివారి మంటపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేయగా ఆలయ ఈవో వినోద్ రెడ్డి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# మంథని వార్త

# పకడ్బందీగా వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

**జిల్లా అదనపు కలెక్టర్ వేణు**

మంథని రూరల్ ప్రభాతవార్త:

జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పకడ్బందీగా వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణు ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., మంథని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మంథని మండలం గుంజపడుగు, అంగ్లూరు, మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ వేణు జిల్లా సహకార అధికారి శ్రీమాలతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వేణు మాట్లాడుతూ, శుభ్రపర్చి ఆరబెట్టిన, 17శాతం తేమ వచ్చిన ధాన్యాన్నే తూకం వేయాలని సూచించారు. అంతేగాకుండా కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యాన్ని వెనువెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించడంతో పాటు వెంటనే ట్యాబ్ లో నమోదు చేయాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో హమాలీలు, సెంటర్ నిర్వాహకులు, రైతులు సమన్వయంతో మెలిగి వరి ధాన్యం కొనుగోళ్లు ప్రశాంతంగా జరిగేలా చూడాలని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంట ఏడిఏ అంజని, రెవెన్యూ డివిజనల్



అధికారి సురేష్, తహశీల్దార్ కుమారస్వామి, సహకార శాఖ అధికారి బి.నరేష్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# భూ భారతి చట్టంపై ప్రజలకు అవగాహన ఉండాలి

**అవగాహన సదస్సులో పాల్గొన్న దుద్దిల్ల శ్రీను బాబు**

మంథని రూరల్ ప్రభాతవార్త:



ప్రజా ప్రభుత్వం ప్రజల సౌకర్యం కోసం భూ భారతి చట్టం ప్రజలందరికీ అవగాహన ఉండాలి రాష్ట్ర ఐటీ శ్రీధర్ బాబు సోదరుడు శ్రీనుబాబు అన్నారు. మంథని మండలం నాగారం గ్రామంలో నీ రైతు వేదిక వద్ద భూభారతి చట్టం పై అవగాహన సదస్సు లో ప్రజలతో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో భూ సమస్యలతో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పరిష్కరించలని ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉండాలని శ్రీను బాబు అన్నారు. భూభారతి చట్టం పై ప్రజలకు మరింత అవగాహన కల్పించలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ వేణు, ఆర్డీవో, తహసీల్దార్, ఏ డి ఏ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రకృతి వైద్యం తో పాటు డైటీషియన్ వల్ల ఎన్నో ప్రయోజనాలు

**డాక్టర్ శరణ్య**

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం సెంటినరీకాలనీ లోనీ డాక్టర్ శరణ్య ప్రకృతి వైద్యం మరియు ఆక్యుపంక్చర్ హెల్త్ కేర్ సెంటర్ లో బుధవారం రోజు సర్టిఫైడ్ న్యూట్రిషన్ మరియు హోలిస్టిక్ హెల్త్ కోచ్ రేష్మ చే హైదరాబాద్ లో తయారుచేయబడిన నాచురల్ డైటీషియన్ ప్రొడక్ట్ లను మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ డాక్టర్ శరణ్య యాదవ్ ప్రకృతి వైద్యం ద్వారా మందులు ,ఆపరేషన్ అవసరం లేకుండా దీర్ఘకాలిక వ్యాధులను నయం చేయడం జరుగుతుం దన్నారు. ఇప్పుడు డైటీషియన్ రేష్మ తో కలిసి అతి తక్కువ ధరలతో స్వయంగా తయారుచేసిన న్యాచురల్ డైట్ ప్రొడక్ట్ లను గ్రామీణ ప్రాంత ప్రజలు అందుబాటులో తేవడం చాలా అభినందనీయం అని తెలిపారు. అలాగే ప్రకృతి వైద్య ,యోగ నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్ మాట్లాడుతూ ప్రకృతివైద్యం తో పాటు డైట్ కూడా పాటించినట్లయితే ఆరోగ్య సమస్యలను త్వరగా నయం చేసుకోవచ్చన్నారు. ప్రస్తుతం పిల్లల బ్రెయిన్ ఎదుగుదలకు,బరువు తగ్గుటకు, స్త్రీల సంబంధిత సమస్యలు పీసీఓడీ మొదలకు వంటి వాటికి, మధుమేహం,చర్మ సౌందర్యం, తల జుట్టు ధృడత్వంకు సంబంధించివి అందుబాటులో ఉన్నవి అని తెలిపారు. వీటితో పాటు అవసరం అయిన వారు కన్సల్టేషన్ కోసం 9100515138 ద్వారా సంప్రదించి మరిన్ని వివరాలు తెలుసుకోవాలని తెలిపారు.కావున పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# దళితుల భూములు అమ్ముకున్న వ్యక్తిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

రామగిరి ప్రభాతవార్త:



మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన దళితుల భూములను అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కబ్జా చేసి అమ్ముకున్నాడని రేణికుంట్ల కొము రయ్య మంగళవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. బేగంపేట గ్రామ శివారులోని సర్వేనెంబర్ 491 లో అసైన్మెంట్ చేసిన దళితులకు కేటాయించిన పట్టా భూములను పక్క సర్వే నెంబర్ లో ఉన్నటువంటి బేగంపేట గ్రామానికి చెందిన పట్టాదారు దళితులకు చెందినటువంటి భూమిని కబ్జా చేసి ఎకరం ఐదు లక్షల చొప్పున మొత్తం ఐదు ఎకరాల భూమి ఇతరులకు అమ్ముకున్నాడని ఆరోపిస్తూ మంగళవారం సెంటినరీ కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్ కు వచ్చినటువంటి జిల్లా కలెక్టర్ ను రేణికుంట్ల కొమురయ్య కలిసి దళితుల భూములు ఆక్రమించుకుని అమ్ముకున్న వ్యక్తిపై ఫిర్యాదు చేశారు.దళితులకు కేటాయించిన భూమిని హద్దులు నిర్ధారణ చేసి తిరిగి దళితులకు కేటాయించిన భూమి దళితులకే కేటాయించి,దళితుల భూమిని అక్రమంగా కబ్జా చేసి అమ్ముకున్న వారిపై, కొన్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదు లో పేర్కొన్నారు.

# హోటల్స్ కిరాణా దుకాణాలలో మున్సిపల్ కమిషనర్ తనిఖీలు

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణం లో వివిధ హోటల్స్, కిరాణం షాప్స్ మరియు బేకరీ షాపులలో ప్లాస్టిక్ కల్తీ ఆహార పదార్థాల పై బుధవారం మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఆకస్మిక తనిఖీ నిర్వహిచారు. ప్లాస్టిక్ వస్తువులు అమ్మకం చేస్తున్న దుకాణ యజమానులకు జరిమానా విధిస్తూ ఎక్స ఫైరీ డేట్ అయిపోయిన ఆహార పదార్ధలను సీజ్ చేసిన మునిసిపల్ కమిషనర్ ఎన్.మనోహర్ వెంట హెల్త్ అసిస్టెంట్ సునీల్ మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలి

**దుద్దిల్ల శ్రీను బాబు**

మంథని ప్రభాతవార్త:



దేశంలో జరుగుతున్న ఉగ్రవాదుల దాడులు భారతీయులంతా ముక్త కంఠంతో ఖండించాలని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీనుబాబు అన్నారు. జమ్ము కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా బుధవారం రాత్రి మంథని లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీను బాబు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి దేశంలో ఉగ్రవాద దాడులు పెరిగిపోయాయని ఉగ్రవాదులను అరికట్టడంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇప్పటికైనా దేశ ప్రజల ప్రాణాలను రక్షి ంచే విధంగా కేంద్ర ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గాంధీ చౌక్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రసాద్, యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు ఒడ్నల శ్రీనివాస్, రామ్ సురేష్ రెడ్డి, ముస్కుల సురేందర్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, ఆయేషా, మూల సరోజన, సంతోషి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# పర్యాటకులపై దాడి అత్యంత హేయమైన చర్య

**టీపీసీసీ సీనియర్ నాయకుడు కరంచంద్**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

జమ్మూకాశ్మీర్ లోని పహల్గాం లో విహారాయాత్ర కోసం ఆహ్లాదకరమైన వాతావరణంలో, రమణీయ ప్రకృతిని ఆస్వాదిస్తూ.. ఆదమరచి ఉన్న పర్యాటకులను ఉగ్రమూకలు తుపాకులతో విరుచుకుపడి,కాల్చివేయడం అత్యంత హేయమైన చర్య అని, ఇంతటి పాశవిక దాడికి పాల్పడ్డ ఉగ్ర దాడి నిందితులను కఠినంగా శిక్షి ంచాలని టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ అన్నారు.ఈ సందర్భంగా హైదరాబాదు నుండి చరవాణి ద్వారా బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. వారం క్రితం వివాహం చేసుకొని హనీమూన్ కు పహల్గం వెళ్లిన వినయ్ సర్వాల్ దంపతులపై మృత్యువు ఉగ్రదాడి రూపంలో వారి బంధాన్ని ముక్కలు చేయడం,భర్త మృతదేహం ముందు భార్య విలపించే దృశ్యం.. యావత్ దేశాన్ని కలచివేసిందని కరంచంద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మృతుల పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండలంలోని ఇబ్రహీంపట్నం, కేశవాపూర్ ,ఎర్రపూర్, గోధుర్, తిమ్మాపూర్, కోమటి కొండాపూర్ రైతులను వెంటనే ఆదుకోవాలని కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఇటీవల ఈదురు గాలులకు నువ్వులు, సజ్జ ,వరి పంటలు, మొక్కజొన్న ,మామిడి, రైతులు తీవ్రంగా నష్టపోయారని ముఖ్యంగా వరి పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షంతో నష్టపోయారని ప్రవీణ్ కుమార్ తెలిపారు. అలాగే పలువురు గుడిసెలు సైతం దెబ్బతిన్నాయని, పంటలు నేలరాలయని నష్టపోయిన రైతులను పరామర్శించి రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకొని జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ మంత్రి వెంటనే స్పందించి ప్రభుత్వం తరఫున రైతులను ఆదుకోవాలని, అలాగే నష్టపోయిన రైతులకు వెంటనే ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల టిడిపి అధ్యక్షులు ఎండి సాదుల్లా నియోజకవర్గ టిడిపి సభ్యులు రాజ గణేష్ ,కోరుట్ల పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు మహదేవ్, ఇర్నాల గంగులు ,శ్రీనివాస్ ,బాలే మారుతి రైతులు రాములు ,మల్లయ్య, లచ్చయ్య, దయాకర్, లక్ష్మణ్ ,పెద్ది నరసయ్య ,రాజేశ్వర్, గంగాధర్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న శ్రీను బాబు

మంథని రూరల్ -ప్రభాతవార్త:



మంథని మండల కన్నాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రాంగణంలో శ్రీశ్రీశ్రీ కృష్ణ భగవానుని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న దుద్దిల్ల శ్రీను బాబు అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి నీ దర్శిం చుకుని ఈ ప్రాంత ప్రజలందరూ సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుణ్ణి కోరారు. ఈ కార్యక్రమంలో మం డల పార్టీ అధ్యక్షులు అయిలీ ప్రసాద్, మంథని మున్సిపల్ మాజీ చైర్మన్ రమా సురేష్ రెడ్డి, తోకల మల్లేష్ తో

# అక్రమ ఇసుక దందాతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం ?

**తారా స్థాయికి చేరిన ఇసుక పంచాయితీ ?**
**ఇసుక దందాలో అధికారుల పాత్ర పై ఆరోపణలు..?**





ఎండపల్లి, ప్రభాతవార్త: అక్రమ ఇసుక దందా పంచాయతి చిలికి చిలికి గాలివానగా మారి ఘర్షణ వరకు చేరింది. వివరాల్లోకి వెళితే చర్లపల్లి గ్రామంలో బుధ వారం పేద ప్రజలు తమ గృహ నిర్మాణ అవసరాల కోసం మధ్యవర్తి ఎవరూ లేకుండా ఓ వ్యక్తి తో ఇసుక తెప్పించుకుంటున్న విషయం తెలుసుకున్న స్థానికంగా ఉన్న అక్రమ ఇసుక వ్యాపారస్తుడు తనను కాదని ఎలా తెస్తారో అని ,ఎలాగైనా అడ్డుకట్ట వేయాలని తలంచి రాజారాంపల్లి నుండి గ్రామానికి వస్తున్న ఇసుక ట్రాక్టర్ సమాచారాన్ని అధికారులకు అందించినట్లు గృహ యజమాని ఆరోపించారు. దీంతో అధికారులు దాడి చేయడం తో ఇసుక రవాణా ఆగి గృహ స్లాబ్ నిర్మాణం ఆగిపోయిందనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న గృహ యజమాని సిండికేట్ గా మారి ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తిని ప్రశ్నించగా తమని కాదని ఇసుక వ్యాపారం చేస్తే ఫలితం ఇలాగే ఉంటుందనీ అధికారులు తాము చెప్పినట్లే నడుచుకుంటారని చెప్పారని గృహ యజమాని ఆరోపించారు. అధికారులు ఇసుక మాఫియా కి సహకరించడం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిం చారు. కొంత కాలంగా అక్రమార్కులు అక్రమ ఇసుక రవాణా చేస్తు పేద ప్రజల నుండి ఇష్టాను సారంగా డబ్బులు వసూలు చేస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా అధి కారులు స్పందించి అక్రమ ఇసుక దందా చేస్తున్న అక్రమార్కులకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

---

# ధర్మపురి వార్త

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



చందోలి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో చిల్వకోడూర్, దమ్మన్నపేట, ఆత్మకూర్, నంచర్ల ఫాక్స్ ఆధ్వర్యంలో తిరుమలాపూర్ (పిడి) లలో ఫ్యాక్స్ చైర్మన్ లు గందే వేణు మాధవరావు,మంత్రి వేణు, తహాసిల్దార్ వరదన్ లు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే మద్దతు ధర లభిస్తుందని దలారులకు అమ్మి మోసపోకుండా ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని రైతులకు సూచించారు.రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఫాక్స్ సిబ్బంది ని తహాశీల్దార్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేవెల్ల సత్తయ్య, మాజీ ఏఎంసి చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు,పాక్స్ డైరెక్టర్లు నాగయ్య, కొమురయ్య, మార్కెట్ డైరెక్టర్ లు నక్క రాజయ్య,అత్తెన శివయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాశ గంగాధర్,ఆంజనేయులు, హరి,రాజిరెడ్డి,సత్యం,పోచమల్లు ఫాక్స్ సిబ్బంది ,రైతులు పాల్గొన్నారు

---

## బాధిత కుటుంబానికి ప్రభుత్వ విప్ పరామర్శ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని చిల్వాకోడూరు గ్రామంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఇటీవల ఒరగంటి మల్లయ్య తల్లి మరణించగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని వారికి భరోసా కల్పించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి,మాజీ సర్పంచులు రేవెల్ల లింగన్న, సత్తయ్య, మాజీ ఎంపిటిసి దాసరి తిరుపతి గౌడ్, నాయకులు కందుకూరి శ్రీనివాస్ లు పాల్గొన్నారు

## ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



ధర్మపురి, ప్రభాతవార్త: జమ్ము కాశ్మీర్ లోని బైసారన్ లోయలో ఉగ్రవాదుల దాడిలో 28 మంది మృతి చెందడం బాధాకరమని, ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.సందర్భంగా బుధవారం ఆయన సెల్ ఫోన్ ద్వారా మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడి అనేది పిరికిపంద చర్యగా భావించాలని, బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధ్యత కుటుంబ సభ్యులకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి వారికి భరోసా కల్పించాలని పేర్కొన్నారు.

## ఉగ్రవాద ముఠాకు తగిన గుణపాఠం చెప్పాలి

**కొమిరెడ్డి లింగారెడ్డి**



మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త: జమ్మూ కాశ్మీర్ లోని అనంత్నాగ్ జిల్లా పహల్గాంలోని బైసరన్ లోయలో పర్యాటకులపై పాకిస్తాన్ ముష్కరుల ఉగ్రవాదులు తుపాకులతో విచక్షణా రహితంగా దాడి చేయడాన్ని కొమిరెడ్డి లింగారెడ్డి బుధవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. దేశ, విదేశీ పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపిన దాడి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విచక్షణారహితంగా పర్యాటకులపై కాల్పులు జరిగి 28 మంది మృతికి కారణమైన పాకిస్తాన్ ఉగ్రవాద ముఠాకు తగిన గుణపాఠం చెప్పాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భారతదేశంలోని వివి పాకిస్తాన్ కేంద్రంగా ఉగ్రవాద కార్యకలాపాలు సాగిస్తున్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ పర్యాటకులపై దాడికి పాల్పడినట్లు ప్రకటించుకున్న ఉగ్ర మూరాను ఉపేక్షి ంచవద్దన్నారు. పర్యాటకులపై కాల్పులు జరిపి 28 మంది మృతికి కారణమైన ఉగ్రవాదులను కేంద్ర ప్రభుత్వం తక్షణమే సర్జికల్ స్ట్రైక్ చేపట్టి,మట్టుబెట్టాలన్నారు.ఉగ్రవాదులకు ఆశ్రయమిస్తూ, భారతదేశ సార్వభౌమత్వాన్ని, ప్రజల మధ్య సామరస్యాన్ని దెబ్బతీయాలని, దేశంలో అల్లర్లు చెలరేగేందుకు కుట్ర చేస్తున్న పాకిస్తాన్ కు తగిన గుణపాఠం చెప్పాలని లింగారెడ్డి పేర్కొన్నారు.ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన బాధిత కుటుంబాల సభ్యులను ఆదుకునేందుకు ఒక్కొక్కరికి రూ.1కోటి పరిహారం అందజేయడంతోపాటు, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించి, అండగా నిలువాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మండలం దోనూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు సింగపూర్ లో ఉంటున్న అదే గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి మందపల్లి రమేష్ బుధవారం కంప్యూటర్ ను బహుకరించారు.ప్రాథమిక పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు కంప్యూటర్ పై అవగాహన కలిగి ఉండేందుకు ఇట్టి కంప్యూటర్ ను విరాళంగా అందించినట్లు రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా రమేష్‌ను స్థానికులతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్న ప్రియ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ప్రతి మనిషి తన జీవితంలో ఉజ్వల భవిష్యత్తు చదువుతోనే లభిస్తుందని విద్య ద్వారానే సమాజంలో ఉన్నత విలువ గుర్తింపు లభిస్తాయని, ప్రతి ఒక్కరు చదువుకొని గొప్ప స్థాయికి ఎదగాలని లక్ష్మీపూర్ మాజీ ఎంపిటిసి గోవిందుల లావణ్య జలపతి అన్నారు.గొల్లపల్లి మండలం లోని లక్ష్మీపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువులో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు తెలిపి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక స్థాయిలో ఎంత గొప్పగా చదివితే భవిష్యత్తు లో అంత గొప్ప ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పూర్ణచందర్, ఉపాధ్యాయులు రమేష్, దుర్గదేవి ,గాయత్రి, శ్రీలత, రుహిణ,నాయకులు బుజపెల్లి గంగారెడ్డి. గ్రామస్తులు, పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి బిజెపి వ రాజీ ఎమ్మెల్యే పరామర్శ

పెద్దపల్లి-ప్రభాతవార్త:



ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్దపల్లి ఆంధ్రజ్యోతి జర్నలిస్టు నాగులమల్యాల శివాచారి తండ్రి రాజేశం మరణించగా ఆయన కుటుంబాన్ని కలిసి పరామర్శించారు పెద్దపల్లి బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి. ఈ సందర్భంగా గుజ్జుల మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన తీరు దురదృష్టకరమని, పేదరికాన్ని అనుభవిస్తూ కూడా నిజాయతీనే నమ్ముకున్న వ్యక్తిగా రాజేశం పేరు గడించారని గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వం రాజేశం కుటుంబానికి బాసటగా నిలవాలని కోరారు. ఆయన వెంట బిజెపి నాయకులు జంగ చక్రధర్ రెడ్డి, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, , గర్రెపల్లి నారాయణస్వామి, వెల్లంపల్లి శ్రీనివాసరావు, ఆనంద్ తదితరులు ఉన్నారు.

---

## ఘనంగా చల్మెడ జన్మదిన వేడుకలు

**సెస్ డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకులు**

రుద్రంగి ప్రభాత వార్త: వేములవాడ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు 63వ జన్మదిన వేడుకలను బుధవారం రుద్రంగి మండకేంద్రంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ ఎంపీపీ గంగం స్వరూపరాణి, బీఆర్ఎస్మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినం పురస్కరించుకొని మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహ స్వామిఆలయ ఆవరణలో కేక్ కట్ చేసి నాయకులు సంబురాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ చల్మెడ లక్ష్మీనరసింహారావు ఇలాంటి జన్మదిన వేడుకలుమరెన్నో జరుపుకోవాలని, వారు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడుకొడగంటి శ్యామ్, నాయకులు గంగం మహేష్, మంచె రాజేశం, జమీల బేగం, నాగులపల్లి రవి, గొల్లెం నర్సింగ్, తలారి నర్సయ్య, సింగారపు గంగాధర్, నరేష్,మణిదీప్, కొండయ్యలతో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి చట్టంపై సందేహాల నివృత్తికి కృషి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారం**
**-మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు**

పెద్దపల్లి బ్యూరో - ప్రభాతవార్త:



మంథని మండలంలోని నాగారం రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం పై రైతులకు ప్రజలకు ఉన్న సందేహాలను పూర్తిస్థాయిలో నీ వృత్తి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం మంథని మండలంలోని నాగారం రైతు వేదిక వద్దనిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం



అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఒటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం తనకా బదిలీ బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని, స్లాట్ బుకింగ్, స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ న్యూట్రిషన్ ఫీజు చెల్లింపు అంటే నిర్ణీత తేదీల్లో చట్ట ప్రకారం సొంత దస్తావేజు రాసుకొని సమర్పించాల్సి ఉంటుందని, దస్తావేజుతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుంచి భూమి పట్టం సమర్పించాలని అన్నారు. వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణిత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు.భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని లేకుంటే గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూమి హక్కు కలిగిన రైతులందరికీ 300 రూపాయల ఫీజు తో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్ , మంథని తహసిల్దార్ కుమార స్వామి, రైతులు, ప్రజా ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందాలి

**- పైలట్ ప్రాజెక్ట్ గ్రామాలు, వార్డుల్లో లక్ష్యం పూర్తి చేయాలి**
**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్ట్ గ్రామాలు, వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి బుధవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని మండలాలు, మున్సిపాలిటీల వారిగా ఇండ్ల నిర్మాణాల పురోగతి పై ఆరా తీశారు. ఎందుకు లక్ష్యం చేరుకోలేదో వివరాలు అడిగి తెలుసుకొని, త్వరగా ఎలా పూర్తి చేయాలో సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలనేది రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఆశయమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామ, కమిటీలు గుర్తించిన వారితో పాటుగా ఎవరైనా నిరుపేదలు ఉంటే పూర్తి వివరాలుతీసుకొని ఇండ్లు ఇవ్వాలని సూచించారు. గ్రామాలు, వార్డుల్లో గతంలో నిర్మించి మధ్యలో వదిలేసిన గృహాలను ఇంది రమ్మ ఇండ్ల పథకంలో చేర్చవద్దని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకువాటిపై తర్వాత నిర్ణయం తీసుకుంటామని వివరించారు. ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని తెలిపారు. రవాణా ఛార్జీలు మాత్రమే లబ్దిదారు చెల్లించాలని పేర్కొన్నారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక అయిన గ్రామాలు, వార్డుల్లో లక్ష్యం మేరకు నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ మేరకు అధికారులు సమన్వయంతో పని చేసి ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా



చూడాలని తెలిపారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో అధికారులు నిత్యం క్షేత్ర స్థాయిలో పర్యటించి,అర్హులకు ఇండ్ల నిర్మాణాలపై సూచనలు అందించాలని, పనులు వేగంగా పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి, సర్వే వివరాలు ప్రతి రోజూ సాయంత్రం తమకు పంపించాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, పీడీ హౌసింగ్ శంకర్, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి పెద్దపీట:ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వైద్యానికి పెద్ద పీటవే సింధని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ గర్ల్స్ హైస్కూల్లో పీఎం శ్రీ నిధులు 13 లక్షల 50వేలతో సైన్స్ ల్యాబ్ భవన నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ సైన్స్ ల్యాబ్ తో విజ్ఞాన సముపార్జన ....తెలంగాణ రాష్ట్రంలో విద్య,వైద్యానికి పెద్ద పీట జగిత్యాల జిల్లా కేంద్రం లో వైద్యం వైద్య పై ప్రత్యేక దృష్టి..విద్య వైద్యానికి అత్యధిక నిధులు తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక పల్లె దవాఖానా లు జగిత్యాల నియోజకవర్గానికి..ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో 5 కోట్ల తో అభివృద్ధి పనులు..సైన్స్ ల్యాబ్ ఏర్పాటు తో విద్యార్థులకు నాణ్యమైన బోధన,కొత్త ప్రయోగాల నాంది కి,నూతన ఆలోచన కు దోహదపడతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఇ ఓ రాము నాయక్, ఎం ఈ ఓ భీమయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ లైబ్రరీ డైరెక్టర్ సుధాకర్,డిష్ జగన్,తోట మల్లికార్జున్,క్యాదసు నవీన్,మేక పవన్,హెడ్ మాస్టర్ రామానుజం, ఏ ఈ ధనుంజయ్, ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆనంద్‌రావు, శంకర్,ఉపాధ్యాయులు,విద్యార్థులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఇందిరమ్మ
# ఇండ్ల ఎంపిక జరగాలి

**-లబ్ధిదారుల ఎంపికపై శిక్షణ అధికారులు సమన్వయంతో పనిచేయాలి**
**–జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:



పకడ్బందీగా ఇందిరమ్మ ఇల్లు ఎంపిక జరగాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుబుధవారం రోజున జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతా తో కలిసి పాల్గొ న్నారు . రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టబడిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం ద్వారా ఇందిరమ్మ ఇల్లు మంజూరు కొరకై సొంత స్థలం కలిగి ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించుట కొరకై జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో నలుగురిని గెజిటెడ్ స్పెషల్ ఆఫీసర్ లను మండలాల వారిగా కమిటీలు ఏర్పాట్లు చేసి పకడ్బందీ గా అవకతవకలు తావు లేకుండా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇల్లు లేని నిరుపేదలు దరఖాస్తులు చేసుకున్న వారికి పకడ్బందీగా వెరిఫికేషన్ చేయాలని అధికారులను సూచించారు.జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ ప్రాజెక్టర్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నదిఈ శిక్షణ కార్యక్రమంలో వచ్చిన అధికారులను ఉద్దేశించి రాష్ట్ర అధికారాలకు ఆదేశాల మరియు సూచనలు పాటిస్తూ ఆయా గ్రామంలోని ఇందిరమ్మ కమిటీల ద్వారా దరఖాస్తుల జాబితా లను పరిశీలిస్తూ ఇల్లు లేని నిరుపేదలకు గుర్తించి వలసిందిగా అధికారులను ఆదేశించారు .ఇందిరమ్మ ఇండ్లకు అర్హులను గుర్తించుటకు ఈ క్రింది విషయాలను గమనించవలసిందిగా అధికారులను సూచించారు .సొంత ఆర్ సి సి ఇండ్లు కలిగి ఉండరాదు. 2.5 ఎకరాల పైన వ్యవసాయ భూమి కలిగి ఉండరాదు. సొంత కారు ఉండరాదు కుటుంబ సభ్యుల కు ప్రభుత్వ ఉద్యోగం కలిగి ఉండరాదు. వలస వెళ్లిన వారై ఉండరాదు ఆదాయపు పన్ను చెల్లించిన వారై ఉండరాదు. ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారులు తప్పనిసరిగా . బి పి ఎల్ దారిద్య దిగువ రేఖ అయి ఉండాలి .ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మరియు రెవెన్యూ డివిజనల్ అధికారులు ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భూభారతిపై రైతులకు అవగాహన కల్పించాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు భూభారతి చట్టంపై అవగాహన సదస్సును వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేటలో బుధవారం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ,భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సరైన ప్రణాళికతో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. భూ సమస్యలతో బాధపడే వారంతా చట్టాన్ని సద్వినియం చేసుకొని హక్కులు పొందాలని పిలుపునిచ్చారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందజేస్తారని వివరించారు. గ్రామ రెవిన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని పేర్కొన్నారు. హన్మాజీపేట్ పేట బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు.మన ప్రాంతాన్ని రాజకీయాలకతీతంగా అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని స్పష్టం చేశారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి నీ రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకు వచ్చిందని తెలిపారు. రెండు చట్టాల మధ్య తేడాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎమ్ సీ చైర్మెన్ రొండి రాజు, వేములవాడ అర్బన్, రూరల్ తహసీల్దార్లు విజయ్ ప్రకాష్ రావు, అబూ బాకర్, వ్యవసాయ అధికారి సాయి కిరణ్, రైతులు పాల్గొన్నారు



ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లో గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ॥ రవీందర్ గారు మరియు ఉన్నత ప్రాథమిక పాఠశాల విఠల్ నగర్ ఎస్ఐ రమేష్ తల్లితండ్రుల తో సమావేశం నిర్వహించి వేసవి సెలవులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, సైబర్ క్రైమ్స్, మైనర్ డ్రైవింగ్, పిల్లలపై సోషల్ మీడియా ప్రభావం, చెరువులు, బావులు, నదులు, వాగులలో ఈత కు వెళ్లడం, అక్కడ జరిగే ప్రమాదాలపై తల్లితండ్రులకు అవగాహనా కల్పించి వివరించారు.

## వేసవి కాలంలో తల్లితండ్రులు మీ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి

ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి

**పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త:**

పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓ కన్నేసి ఉండాలి. పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. ప్రమాదం జరగకుండా ముందస్తుగానే జాగ్రత్తలు పాటించడం మంచిదని గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి గారు తల్లితండ్రులకు సూచించారు. ఈరోజు నుండి పాఠశాలలకు వేసవి సెలవులు సందర్భంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ హెడ్ మాస్టర్ మల్లేశం గారి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థుల తల్లితండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశం లో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి గారు పాల్గొని ఈ సందర్భంగా తల్లిదండ్రులకు పలు సూచనలు జాగ్రత్తగా తెలియజేయడం జరిగింది... పిల్లలను బావుల్లో, అలాగే చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించకండి..అవసరమైతే ఈత నేర్పించాలి అంటే మీరే స్వయంగా వారికి తోడుగా వెళ్లండి. .. మైనర్ పిల్లలకు మోటార్‌సైకిల్ నడపమని వారి చేతికి తాళాలు ఇవ్వకండి. వారికి తాళాలు కనిపించకుండా ఉండేలా జాగ్రత్త తీసుకోండి... మొబైల్ ఫోన్లు, ట్యాబ్లు వారి చేతికి ఇవ్వకండి. సోషల్ మీడియా వాడకం వలన ప్రమాదం లో పడే అవకాశం ఉంది. తెలియని వారు పంపిన మెసేజ్ లు, ఫోన్ కాల్స్, లింక్ లు ఓపెన్ చేసి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయే అవకాశం ఉందన్నారు. స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకండి. చెడు స్నేహితుల వలన చెడు అలవాట్ల కు బానిసలుగా మారి భవిష్యత్తు జీవితాలు నాశనం చేసుకొనే అవకాశం ఉందన్నారు. మధ్యాహ్న సమయంలో ఆరుబయట ఆడుకోవడానికి అనుమతించకండి. ఉదయం మరియు సాయంత్రం వేళల్లో మాత్రమే ఆడుకోవడానికి వారికి అనుమతినివ్వండి. ఇంట్లో పెద్దలతో వారు ఎక్కువ సమయం గడిపేలా చూడండి. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంప్రదాయాలను నేర్పించాలి... సంప్రదాయ పనులు గురించి వారికి చెప్పాలి. ఇలా పైన పేర్కొన్న జాగ్రత్తలు పాటించినట్లయితే ఈ వేసవి సెలవులు ఇట్టే గడిచిపోతాయి.... సంప్రదాయ పనులు చెప్పాలి. పైన పేర్కొన్న జాగ్రత్తలు పాటిస్తే ఈ వేసవి సెలవులు ఇట్టే గడిచిపోతాయి అని సీఐ గారు తల్లితండ్రులకు సూచించారు.ఈ సమావేశం లో స్కూల్ టీచర్స్ తల్లితండ్రులు పాల్గొన్నారు.

### ప్రశాంతంగా జరుగుతున్న ఓపెన్ స్కూల్ పరీక్షలు

**పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త:**

జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవిజిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ ఎస్.ఎస్.సి !! ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 26 వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12:00 !! మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్స్ లలో ఓపెన్ స్కూల్ ఎస్.ఎస్.సి !! ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయని , ఎస్.ఎస్.సి కు 1 పరీక్షా కేంద్రం, ఇంటర్మీడియట్ కు 3 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 4 సెంటర్లను సందర్శించారని తెలిపారు. 10వ తరగతి పరీక్షకు 284 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 249 మంది విద్యార్థులు హాజరయ్యారని, ఇంటర్ పరీక్షకు 619 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 556 మంది విద్యార్థులు హాజరయ్యారని పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, మాల్ ప్రాక్టీస్ జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లిచే జారీ చేయనైనది.

## టూరిస్టులపై ఉగ్రవాదుల దాడిని సహించేది లేదు

వేములవాడ యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు న్యాత నవీన్‌నంది

చౌరస్తా వద్ద కొవ్వొత్తులు వెలిగించి మృతులకు ఘన నివాళి

**వేములవాడ ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**



జమ్మూ కశ్మీర్ పహల్గాంలోని బైసరన్ మైదాన ప్రాంతంలో మంగళవారం ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన ఘటనపై వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు న్యాత నవీన్ తీవ్రంగా ఖండించారు. దీనిని నిరసిస్తూ పట్టణంలోని నంది చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి కొవ్వొత్తులు వెలిగించి మృతులకు నివాళి అర్పించారు. ఇది క్షమించరాని నేరమని, అమాయక భారత పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను వెంటనే సైనికులు పట్టుకొని ప్రజలు చూస్తుండగానే బహిరంగ ప్రదేశాల్లో ఉరితీసి చంపాలని ఆయన డిమాండ్ చేశారు.. భారతదేశంలో ఎంతో శాంతిని సర్వమత సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తుంటే కొన్ని విదేశీ శక్తులు భారత్ పై పగతో రాజకీయంగా ఏం చేయలేక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుండడం సిగ్గుచేటని అన్నారు. ఇలాంటి ఘటనలతో భారత ఆత్మస్థైర్యం దెబ్బ తీయలేరని ప్రతి పౌరుడు పంజా బిగించి ఉగ్రవాదుల భరతం పట్టేందుకు పార్టీలకు అతీతంగా భారత్ సిద్ధంగా ఉందన్నారు.. రక్తపాతంతో రాజకీయాలను శాసించలేరని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భారత్ లో ఉగ్రవాదుల దుశ్చర్యను వెంటనే నిర్మూలించాలని, ఘటనకు కారకులైన ఉగ్రవాదులను గుర్తించి వారిని ఏరి పారేయాలని సూచించారు. ఉగ్రవాదుల చేతిలో హతమైన భారత ప్రజలు పర్యటకుల ఆత్మకు శాంతి చేకూరాలని అయన దేవున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నాగ మురళి, టౌన్ ఉపాధ్యక్షులు బొమ్మ తిరుపతి, ఇర్ఫాన్, సునీల్, స్తంభంపల్లి సత్యం, సందెల శశి, పసుల అశోక్, ఎబినేజర్, షఫీ, వంశీ, అజయ్, జాన్, సన్నీ, రోహిత్, తదితరులు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు..

## చెన్నమనేని రమేష్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

సిఐడి కి వాంగ్మూలం అందజేసిన ఆది శ్రీనివాస్

**వేములవాడ ప్రభాతవార్త:**



చెన్నమనేని రమేష్ బాబు పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. చెన్నమనేని రమేష్ పై సిఐడి కేసు నేపథ్యంలో బుధవారం సిఐడి కార్యాలయంలో ఆది శ్రీనివాస్ తన వాంగ్మూలాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తప్పుడు పౌరసత్వంతో రాజకీయ పదవులు అనుభవించి చట్టంతో ఆడుకున్న వ్యక్తిని చట్టపరంగా చర్యలు తీసుకొని మళ్ళీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. భారతీయ పౌరుడు కాదని తీర్పు వచ్చిన నేపథ్యంలో సిఐడి అధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపి 2009 నుండి ఎమ్మెల్యే గా ఉన్న కాలాన్ని సరి చేయాలన్నారు. న్యాయస్థానాల పట్ల గౌరవం ఉందని తెలిపారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా అంతిమంగా ధర్మమే విజయం సాధించింది అన్నారు. ఈ కేసులో చెన్నమనేని పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## మానవసేవే మాధవసేవ గ్రామంలో అనేక అభివృద్ధి పనులు శేషం

మాజీ మంత్రి రాజేశం గౌడ్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ప్రజా ప్రతినిధులు నిరంతరం అభివృద్ధి, ప్రజా సేవ చేసినప్పుడే గుర్తింపు ఉంటుందని మాజీ మంత్రి రాజేశం గౌడ్ గౌడ్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా అంతర్గాం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించబడింది ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యార్థులు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు తెలంగాణ రాష్ట్ర మొదటి ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్ జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ మాజీ మంత్రివర్యులు సుద్దాల దేవయ్య గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్, మాజీ ఉప సర్పంచులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గౌరవనీయులు జి. రాజేశం గౌడ్ మాట్లాడుతూ తన హయాంలో గ్రామ అభివృద్ధికి చేసిన కృషిని స్మరించుకున్నారు. గ్రామంలోని పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదివి మంచి విద్యను పొందాలనే సందేశాన్ని అందించారు అలాగే జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ మాజీ మంత్రివర్యులు సుద్దాల దేవయ్య కూడా ప్రసంగించి గ్రామ అభివృద్ధికి తమ పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.

## విద్యార్థులు ఇష్టపడి చదువుకోవాలి చిన్ననాటి నుండే లక్ష్యసాధన కు కృషి చేయాలి

విద్యార్థుల ఇష్టాన్ని తల్లిదండ్రులు ప్రోత్సహించాలి

ఆల్ ఫోర్స్ సంస్థల అధినేత నరేందర్ రెడ్డి

ఇంటర్ ఫలితాల్లో ఆధిపత్యాన్ని కొనసాగించిన జగిత్యాల ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలు..

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

విద్యార్థులు ఇష్టపడి చదువుకొని ఉన్నత మార్కులు సాధించాలనిఅల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి పేర్కొన్నారు ..విద్యార్థులకు అత్యుత్తమ విద్య ద్వారా సంచలనాత్మక విజయాలను నమోదు చేయవచ్చని, నాణ్యమైన బోధన ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చని అందుకు నిదర్శనం ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలే అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక పురానిపేటలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో అట్టహాసంగా ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర ఫలితాలలో జగిత్యాల అల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించిన సందర్భంగా బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతర కృషితో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం మార్కులు మరియు జగిత్యాల జిల్లాలో అగ్రస్థానం సాధించడం చాలా చారిత్రాత్మక విజయం అని కొనియాడారు. ఈ ఫలితాలను సాధించడంలో అధ్యాపకుల కృషి ఎంతగానో చెప్పడంలో అతిశయోక్తి లేదని చెప్పారు. ముఖ్యంగా తల్లిదండ్రులు రెండు సంవత్సరాలు పాటు వారు అందించిన సహకారం చాలా అమూల్యమైనదని మరియు అభినందనీయమని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను ఎల్. హఫ్సా హస్నాయన్ 468, సౌందర్యకారి లహరి 468, వి అంజన 467,అనుగంటి నిషిత 467, ఎం ప్రత్యూష 466 పి నవ్య 466 బి అనన్య రెడ్డి 466 జి చరిత 466. చరణ్ 466 మార్కులు సాధించారు మొదటి సంవత్సరం సీఈసీ విభాగంలో . పల్లె భవజ్ఞ 493ఎండి సంసియా 492 అర్షా తనీమ్ 491. మహీరా బాత్రీ 491కే మోనిక 490 అయేషా ఫిర్దోస్ 490 మార్కులు సాధించారు మొదటి సంవత్సరం బైపీసీ విభాగంలో .సోబియా తస్నీమ 436 మార్కులు సాధించారు రెండవ సంవత్సరం ఎంపీసీ విభాగంలోవి ప్రసీద 994 వర్షిత్ 993 కృష్ణవేణి 992 ఫిర్దోస్ 992 ఏ నిషిత 991 పి మైథిలి 991. ఎన్ శ్రీయుక్త 990 మార్కులు సాధించారు రెండవ సంవత్సరం బైపిసి విభాగంలో. సలేహా తభసుమ 990 మార్కులు సాధించారు అభినందన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలను అద్భుతంగా సాధించి జిల్లాకు వన్నె తేవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, బోధన, బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. అభినందన సభలో భాగంగా విద్యార్థులు తల్లిదండ్రులు నరేందర్ రెడ్డి విద్యాసంస్థల్లో అనుసరిస్తున్న బోధన పద్ధతులు చాలా ఆదర్శనీయమైనవని వారిని ప్రశంసించారు

## వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య

**క్కొడిమ్యాల, ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన దుబ్బాక జమున భర్త రాహుల్ 26 సంవత్సరాలు కులం మాదిగ కొడిమ్యాలలో అత్తగారింట్లో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. వివరాల్లోకి వెళితే మృతురాలు జమునకు గత సంవత్సరం మార్చిలో వివాహం జరిగిందని ఆరు నెలల నుండి ఆమెను తన భర్త దుబ్బాక రాహుల్, మామ దుబ్బాక లక్ష్మీ నారాయణలు అదనపు వరకట్నం కోసం వేధింపులకు గురి చేయగా జీవితం పై విరక్తి చెంది గ్రామంలోని తన అత్తగారింట్లో ఈనెల 21వ తేదీ సోమవారం రోజున ఫినాయిల్ తాగి చీరతో



ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోగా సాయంత్రం 6 గంటల సమయంలో జగిత్యాల లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా 22వ తేదీ మంగళవారం రోజున సాయంత్రం 8 గంటల సమయంలో జమున మరణించినట్లు తన యొక్క తల్లి కొమ్ము పోశవ్వ బుగ్గారం గ్రామం తెలిపిన వివరాల మేరకు కొడిమ్యాల పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

